జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967


కృష్ణ బుధవారం 5 ఆగస్టు 2026 సంపుటి : 01 సంచిక :202 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 , సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 , చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# రెండు రాష్ట్రాలు అభివృద్ధి చేశా

- పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల
- 2024లో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఏ గెలిచింది
- భయంకర పరిస్థితులు, ఒక విప్లవం కారణంగా 57శాతం ఓట్లు వచ్చాయి
- రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ



**అమరావతి**

రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు 2024 నాటి పరిస్థితులు, తాజా పరిస్థితులపై వాస్తవాలు ప్రజల ముందు పెట్టారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నట్లు సీఎం వివరించారు. ఇదొక చారిత్రక అంశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం బాగా పని చేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనమన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు - మిగతా3లో



## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్..

- భారత్ గట్టి వార్నింగ్
- సరిహద్దులో 250 చైనా తయారీ శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్
- జాతీయ ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా సిద్ధమని స్పష్టం చేసిన భారత్
- గతంలో 'ఆపరేషన్ సిందూర్'లో గట్టి బుద్ధి చెప్పామని గుర్తుచేసిన విదేశాంగ శాఖ



## సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

- ఆ సమస్యలపై సమాధానాలు దాటవేస్తూ మోదీ, షా పార్లమెంటును అవమానిస్తున్నారు
- వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్
- "ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం



## దేశంలోనే తొలిసారి 'ఏఐ' ఇంటర్వ్యూలు

- నిరుద్యోగులకు వరం 'నైపుణ్యం' పోర్టల్
- నిరుద్యోగ యువత, విద్యార్థుల కోసం ప్రభుత్వ సరికొత్త అడుగు
- 'నైపుణ్యం' పోర్టల్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటర్వ్యూలు
- తొలి విడతలో 20 లక్షల మందికి అవకాశం

**అమరావతి**

రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం సరికొత్త విప్లవానికి నాంది పలికింది. ఉద్యోగ వేటలో ఉన్న యువత తమ వృత్తిపరమైన సామర్థ్యాలను, నైపుణ్యాలను పక్కాగా అంచనా వేసుకునేందుకు వీలుగా 'నైపుణ్యం' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందులో దేశంలోనే తొలిసారిగా 'ఏఐ ఇంటర్వ్యూ' (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా యువత తమ ప్రతిభను పరీక్షించుకోవడంతో పాటు, లోపాలను సరిదిద్దుకుని - మిగతా3లో

## ఆపరేషన్ త్రిశూల్

- 36 దేశాల నుంచి 274 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం
- రూ. 17874 కోట్ల ఆస్తులు జప్తు!
- 2019 నుంచి 2026 వరకు డేటా విడుదల చేసిన హోం శాఖ
- రూ. 17,874 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్
- హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారు




## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

- జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్
- పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!
- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం






## ఆ వాహనాలకు నో పెట్రోల్

- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశం

## రాష్ట్రంలో ఐదు చోట్ల సీఐఐ ప్రాంతీయ సదస్సులు

- నిర్వహణకు కమిటీల ఏర్పాటు
- నవంబర్ 12,13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సదస్సు
- అక్టోబర్‌లో ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం




**అమరావతి**

ఈ ఏడాది నవంబర్ 12,13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ పార్ట్‌నర్?షిప్ సదస్సు జరగనుంది. దానికి ముందుగా అక్టోబర్?లో ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సులను నిర్వహించనున్నారు. అక్టోబర్ 7న ఐఐఎం విశాఖలోనూ, 12న జేఎన్టీయూ కాకినాడలో, 16న అంబేద్కర్ ఆడిటోరియంలో, 23న జేఎన్టీయూ అనంతపురంలో, 26న శ్రీసిటీ క్రియా యూనివర్సిటీ తిరుపతిలో ఇవి జరగనున్నాయి. ఈ మేరకు పార్ట్‌నర్?షిప్ సదస్సు 2026 సన్నాహక ఏర్పాట్లను - మిగతా3లో

# 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ప్రాజెక్టులు

- జలధార పనుల పురోగతిపై పవన్ సమీక్ష
- అమరజీవి జలధార ద్వారా గోదావరి జిల్లాల్లో తాగునీటి కష్టాలకు చెక్
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు పరిశీలిస్తానన్న పవన్
- నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్‌జీవన్ పనుల వేగం పెంచాలి



**అమరావతి**

జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా గోదావరి జిల్లాల్లో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పనుల పురోగతిపై మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ సమీక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్‌జీవన్ పనుల వేగం పెంచాలని పవన్ సూచించారు. ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు. - మిగతా3లో

# సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. రామమందిర విరాళాల చోరీ, విద్యార్థులపై లాఠీఛార్జ్ అంశాలపై సమాధానాలు ఇవ్వడానికి భయపడి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇలా చేస్తూ పార్లమెంటును అవమానిస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్ చేశారు. అయితే, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఖర్గే కూడా ఈ విషయాన్ని సభలో లేవనెత్తినప్పటికీ, ఆయనకు మాట్లాడే అవకాశం లభించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు సంబంధించిన విలువైన కానుకలు, నగదు విరాళాలు, భూమి కొనుగోళ్లు, నిర్వహణలో నిధుల దుర్వినియోగంపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. "ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం. ఈ ట్రస్ట్ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వంతోనే జరిగింది, దీనికి సంబంధించిన ప్రకటనను స్వయంగా ప్రధాని మోదీ సభలో చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ట్రస్ట్‌కు 70 ఎకరాలకు పైగా భూమిని అప్పగించింది. భూమి పూజ నుంచి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వరకు ప్రతి ముఖ్యమైన సందర్భంలోనూ మోదీ స్వయంగా హాజరయ్యారు. ఇటువంటి పరిస్థితుల్లో, కానుకల చోరీతో సహా వచ్చిన తీవ్రమైన ఆరోపణల విషయంలో ప్రధాని బాధ్యత నుంచి తప్పించుకోలేరు. ఇప్పుడు ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ ఇతర దర్యాప్తు సంస్థలు ఎక్కడ ఉన్నాయో ఆయన సభకు



చెప్పాలి. శ్రీరాముని పేరుతో దోచుకునే వారు దేశం మొత్తానికి క్షమాపణ చెప్పాలి. దేశాన్ని తప్పుదోవ పట్టించడం మానుకోవాలి." అని ఆయన అన్నారు.

అనంతరం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడిన ఖర్గే, సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. "మేము ఈ అంశాలపై చర్చించాలని అనుకుంటున్నాము. ఉభయ సభల్లోనూ చర్చకు అనుమతించాలని మేము చైర్మన్, స్పీకర్‌ను కోరుతున్నాము. రామమందిర విరాళాల సొమ్ము అపహరణ, విద్యార్థులపై లాఠీఛార్జ్? గురించి చర్చిస్తే వాస్తవాలు వాటంతటవే బయటపడతాయి. కానీ ఏదో కారణం వల్ల ప్రభుత్వం భయాందోళనలకు గురైనట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా హోంమంత్రి అమిత్ షా కూడా సభకు రావడం లేదు. వారికి భయమైనా ఉండాలి. లేదా సభకు రాకపోవడం ద్వారా పార్లమెంటును అవమానించాలని వారు భావిస్తుండాలి." అని ఖర్గే ఆరోపించారు. ఈ అంశాలపై లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలు తెలుపుతూ పార్లమెంటు కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారు. వీటిపై సమాధానం డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు భవన ఆవరణలో నిరసనలు చేపట్టాయి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి.

**వారిని క్షమిస్తున్నానని పేర్కొనటం సరికాదు**

రాహుల్ గాంధీ మరోవైపు, దేశంలోని విద్యార్థులు తీవ్రమైన బాధలో ఉన్నారని, వారికి ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి తప్ప, వారిని క్షమిస్తున్నానని పేర్కొనటం సరికాదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. తనను గానీ దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులను గానీ క్షమించడానికి ప్రధాని ఎవరని ప్రశ్నించారు. ఆ హక్కు ఆయనకు ఎవరిచ్చారని నిలదీశారు. దిల్లీలో జరిగిన మాజీ ఎంపీ వైకో పుస్తకావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న రాహుల్, కేంద్రంపై విరుచుకుపడ్డారు. విద్యావ్యవస్థలో పారదర్శకత కరవై తీవ్ర ఆవేదనతోనే విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. పరీక్షలు పారదర్శకంగా జరగాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రధాని, ఆందోళన చేస్తున్న విద్యార్థులను క్షమిస్తున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ చరిత్రను ఆర్ఎస్ఎస్ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోందని, అందుకే ఈ పోరాటం జరుగుతోందని రాహుల్ తెలిపారు.

# ఆపరేషన్ త్రిశూల్

దేశం విడిచి పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. 2019 నుంచి 2026 వరకు మొత్తం 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వీరిలో ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, ఆర్థిక నేరస్థులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు, హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారని తెలిపింది. ఇదే సమయంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం (ౌమీూా) కింద పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన సుమారు రూ. 17874 కోట్ల విలువైన ఆస్తుల్ని ప్రభుత్వ ఏజెన్సీలు అటాచ్ (జప్తు) చేసినట్లు హోం శాఖ స్పష్టం చేసింది. పరారైన ఆర్థిక నేరగాళ్లకు (ఫ్యూగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్) సంబంధించిన కేసుల్లో రూ. 18762 కోట్లను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. హోం శాఖ గణాంకాల ప్రకారం అత్యధికంగా 2025లో పరారీలో ఉన్న 70 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చారు. 2026లో చూస్తే జులై వరకే ఏకంగా 45 మంది అప్పగింత పూర్తయింది. అంతకుముందు 2024 సంవత్సరంలో 43 మంది, 2023లో 37 మంది, 2022లో 40, 2021లో 23, 2020లో ఏడుగురు, 2019లో 9 మందిని భారత్‌కు తీసుకువచ్చినట్లు పేర్కొంది.

**ఏయే నేరాల్లో ఆరోపణలు?**

భారత్‌కు రప్పించిన 274 మంది పరారైన నేరస్థులు వివిధ రకాల దారుణమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరిలో 62 మంది హత్యలు, దోపిడీలు, హింసాత్మక నేరాల్లో నిందితులుగా ఉండగా, 53 మంది అత్యాచారాలు, పోక్సో కేసుల్లో; 42 మంది గ్యాంగ్‌స్టర్ కార్యకలాపాల్లో; 18 మంది మానవ అక్రమ రవాణా, కిడ్నాప్ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. మరో 17 మంది ఉగ్రవాదం, దేశద్రోహం, నార్కో టెర్రర్ కేసుల్లో; 16 మంది డ్రగ్స్, చీణూా కేసుల్లో నేరస్థులుగా ఉన్నారు. స్మగ్లింగ్, నకిలీ కరెన్సీ, సైబర్ నేరాల్లో 12 మంది, ఆర్థిక మోసాల కేసుల్లో 9 మంది నిందితులుగా ఉన్నారు.

**ఆపరేషన్ త్రిశూల్- రెడ్ కార్నర్ నోటీసులు**




పరారీలోని నేరస్థుల్ని గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ త్రిశూల్ చేపట్టింది. ఇక్కడ శాటిలైట్ లొకేషన్ వివరాలు, డిజిటల్ ఫుట్‌ప్రింట్లు, నిఘా వ్యవస్థల ఆధునిక సాంకేతికత సహాయంతో విదేశాల్లో పేర్లు, గుర్తింపులు మార్చుకొని దాక్కున్న నిందితుల్ని గుర్తించగలిగామని తెలిపింది. సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో (×డీ), రా (=డూఙె), చీ×ూా, ఈడీ, విదేశాంగ శాఖ (వీజూూ), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (చీ×డీ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (ణ++×), రాష్ట్ర పోలీసు శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేసింది. దీనిని హోల్ ఆఫ్ గవర్నమెంట్ విధానంగా అభివర్ణించింది.

ఇంకా ఇంటర్‌పోల్ సహకారంతో గత మూడేళ్ల కాలంలో 501 కంటే ఎక్కువగా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయగా, 2026లోనే ఇప్పటివరకు 182 నోటీసులు జారీ అయ్యాయి. మరోవైపు దేశంలోని 1400 కంటే ఎక్కువ పోలీస్ ఏజెన్సీలను ఇంటర్‌పోల్‌తో అనుసంధానించేందుకు భారత్‌పోల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా అంతర్జాతీయంగా సమాచార మార్పిడి సమయం గణనీయంగా తగ్గింది.

**తహవ్వూర్ రాణా అప్పగింత అతిపెద్ద విజయం!**

అమెరికా నుంచి 26/11 ముంబయి దాడి నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణాను భారత్‌కు తీసుకురావడం దేశం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటని హోం శాఖ పేర్కొంది. క్లిష్టమైన ఉగ్రవాద కేసుల్లో భారత్ అనుసరించిన న్యాయపరమైన, దౌత్యపరమైన ప్రయత్నాలకు ఇది ఉదాహరణగా నిలిచిందని తెలిపింది. జమ్మూకశ్మీర్‌లో విదేశాల నుంచి నడిచే నార్కో- టెర్రరిజం నెట్‌వర్క్‌లను ఛేదించడంలోనూ ఈ చర్యలు కీలకంగా మారాయని తెలిపింది. పరారీలో ఉన్న నేరస్థులు కేవలం పాత కేసులకే పరిమితం కాదని, వారు దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వం, శాంతి భద్రతలకు నిరంతర ముప్పుగా ఉంటారని హోం శాఖ స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పరారీలో ఉన్న నేరస్థుల అప్పగింతను జాతీయ ప్రాధాన్యత అంశంగా తీసుకున్నట్లు తెలిపిన హోం శాఖ, ఇందులో భాగంగానే 2018లో ఫ్యూగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు గుర్తుచేసింది.

# ఈ వారం చివర్లో కర్ణాటక, కేరళలో దంచికొట్టనున్న వానలు

ఈ వారం చివర్లో కేరళ, మహేతో పాటు తీరప్రాంత కర్ణాటక, లక్షద్వీప్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అలాగే కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. తీరప్రాంత కర్ణాటకలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఆయా రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడటం, వరదలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడవచ్చని హెచ్చరించింది. అందుకే కొండ ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ రుతుపవన కాలంలో దేశవ్యాప్తంగా 12 శాతం లోటు వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. రానున్న వారాల్లో మధ్య, పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాల తీవ్రత తగ్గుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తర, తూర్పు, ఈశాన్య భారతదేశంలో మరోసారి ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మారుతున్న రుతుపవన సరళి కారణంగా ఇప్పటికే అసోం వరదలతో అతలాకుతలం అయ్యిందని, కేరళలో కొండచరియలు విరిగిపడ్డాయని స్పష్టం చేసింది. పలు రాష్ట్రాల్లో వర్ష సంబంధిత విపత్తులు ఏర్పడ్డాయని వెల్లడించింది.

**నార్త్ ఇండియా**

ఐఎండీ ప్రకారం, జూన్ 1- ఆగస్టు 3 మధ్య దేశంలో సాధారణంగా కురవాల్సిన 472.6 మి.మీల వర్షపాతానికి బదులుగా 416.3 మి.మీల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో భారత్‌లో 12 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గత మూడేళ్లలో అత్యంత వేడైన ఆగస్టు రాత్రిని నమోదు చేసిన నేపథ్యంలో దేశ రాజధాని దిల్లీకి ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం దిల్లీలో మరోసారి వర్షం కురిసే అవకాశం ఉంది. మారుతున్న రుతుపవన సరళి కారణంగా రానున్న రోజుల్లో ఉత్తర భారతదేశంలో వర్షపాతం ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన విస్తారమైన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. రానున్న మూడు రోజుల పాటు జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగవచ్చని ఐఎండీ పేర్కొంది. పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ, యూపీలలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

**తూర్పు భారతదేశం (ఈస్ట్ ఇండియా)**

రానున్న ఆరు రోజుల్లో బంగాల్, సిక్కిం, ఒడిశా, ఝార్ఖండ్, బిహార్‌లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆయా రాష్ట్రాలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఝార్ఖండ్, బిహార్, ఒడిశాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, బంగాల్, సిక్కింలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ భారీ వర్షాల వల్ల వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**ఈశాన్య భారతదేశం**

అసోం, మేఘాలయల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో కూడా రానున్న కొద్ది రోజుల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కాగా, ఇటీవలే పడిన భారీ వర్షాల కారణంగా అసోంలో 87 మంది చనిపోయారు. ఏడు జిల్లాల్లో 1.28 లక్షల మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. మరోవైపు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, ఆయా రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఇదే సమయంలో కొంకణ్, గోవా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ అంచనా వేసింది. కేరళ కూడా చురుకైన నైరుతి రుతుపవనాల ప్రభావంలోనే కొనసాగుతోంది. రానున్న రోజుల్లో కేరళ, మహేతో పాటు తీరప్రాంత కర్ణాటక, లక్షద్వీప్‌లలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళవారం, ఈ వారం చివర్లో కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, తీరప్రాంత కర్ణాటకలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.

## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్

భారత సరిహద్దు వెంబడి చైనా తయారీకి చెందిన దాదాపు 250 ఎస్‌హెచ్-15 శతఘ్నులను పాకిస్థాన్ మోహరించినట్లు వెలువడిన వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి 'అవసరమైన ప్రతి చర్య' తీసుకుంటామని మంగళవారం స్పష్టం చేసింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, దేశ రక్షణకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తేల్చిచెప్పారు. చైనాకు చెందిన 'నొరింకో' సంస్థ నుంచి 236 ఎస్‌హెచ్-15 శతఘ్నుల కొనుగోలుకు పాకిస్థాన్ 2019లో ఒప్పందం కుదుర్చుకుంది. 2022 నుంచి వీటి సరఫరా ప్రారంభం కాగా, భారత్ సరిహద్దులకు ఎదురుగా ఉన్న గుజ్రాన్‌వాలా, సియాల్‌కోట్, జలాల్‌పూర్ జట్టాన్ సెక్టార్లలో వీటిని మోహరించారు. ముఖ్యంగా షకర్‌గఢ్ బల్జ్ సమీపంలో వీటిని అధికంగా కేంద్రీకరించారు. రాకెట్ సాంకేతికత సాయంతో ఇవి 50 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ప్రస్తావించిన జైస్వాల్, ఆనాడు పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పామని గుర్తుచేశారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలను ఆయన 'పూర్తి బూటకం'గా అభివర్ణించారు. ప్రజల అసమ్మతిని అణచివేసేందుకు పాకిస్థాన్ బలప్రయోగం చేస్తోందని, జూన్ నుంచి ఇప్పటివరకు సుమారు 90 మంది పౌరులు మరణించారని ఆరోపించారు. తమ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను తక్షణమే నిర్మూలించాలని ఆయన పాకిస్థాన్‌ను డిమాండ్ చేశారు.

## 'ఆ వాహనాలకు నో పెట్రోల్'




థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. విచారణలో భాగంగా మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ విధానాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని నిరాకరించేలా ఓ పైలట్ ప్రాజెక్టు రూపొందించాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం దిశానిర్దేశం చేసింది. దేశంలోని రహదారులపై తిరుగుతున్న వాటిలో సగానికిపైగా వాహనాలకు బీమా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. అయితే పైలట్ ప్రాజెక్ట్ ద్వారా బీమా లేని వాటికి బంకుల్లో ఇంధనం నిరాకరించడం వల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయని సుప్రీం కోర్టు పేర్కొంది. బీమా లేని వాహనాలను గుర్తించడం, మరోవైపు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉందా?లేదా అనే విషయం యజమానులకు తెలియజేయడంలో దోహదపడుతుందని పేర్కొంది. జాతీయ రహదారులపై భారీ సంఖ్యలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, టోల్ ప్లాజాల వద్ద ఏర్పడుతున్న పొడవైన క్యూల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఇటువంటి కారిడార్లలో పైలట్ ప్రాజెక్టులను అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.


## 'అభిజిత్ దీప్కేకు జడ్ ప్లస్ భద్రత కల్పించాలి'

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు జడ్ -ప్లస్' భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'కాస్ట్రైబ్ మహాసంఘ్' ఫెడరేషన్ డిమాండ్ చేసింది. భద్రత కల్పించకపోతే నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారేల మాదిరిగానే ఆయన కూడా హత్యకు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. దీప్కే ప్రాణాలకు ముప్పు ఉందని వారు తెలిపారు. "అభిజిత్ దీప్కే విద్యా రంగంలోని కుంభకోణాలు, అవినీతికి వ్యతిరేకంగా గళం ఎత్తడమే కాకుండా, ఆ రంగంలోని వ్యవస్థను మార్చడానికి కూడా కృషి చేస్తున్నారు. గతంలో వివిధ రంగాల్లో వ్యవస్థాగత మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించిన వారు హత్యకు గురయ్యారు. డాక్టర్ నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారేల మాదిరిగానే అభిజిత్ దీప్కే కూడా హత్యకు గురయ్యే అవకాశం ఉంది." అని కాస్ట్రైబ్ ఉద్యోగుల ఫెడరేషన్ పేర్కొంది. "దీప్కేకు జడ్ -ప్లస్' భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రపతికి, మహారాష్ట్ర హోం శాఖకు కాస్ట్రైబ్ ఉద్యోగుల ఫెడరేషన్ లేఖ రాసింది. అభిజిత్ దీప్కే లక్షలాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా మారారు. కాబట్టి ఆయన భద్రత అత్యంత కీలకం. ముఖ్యంగా దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన తర్వాత ఆయనకు బెదిరింపులు వస్తున్నందున ఇది మరింత అవసరం. దీప్కే భద్రత విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనకు ‚'-ప్లస్' భద్రత కల్పించాలి." రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్?సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ యువతతో జరపనున్న సమావేశంపై స్పందిచిన అభిజిత్ దీప్కే ఆ సంస్థను విమర్శించారు. "యువతతో మమేకం కావాల్సిన అవసరాన్ని వారు ఆలస్యంగానైనా గుర్తించడం మంచి పరిణామం. అయితే, వారు నిజంగా యువతతో కలవాలని అనుకుంటే యువకులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలి. యువ విద్యావంతులైన నాయకత్వం ముందుకు రాకపోతే ఇటువంటి చర్చలకు పెద్దగా ప్రాముఖ్యం ఉండదు. చర్చ జరగడం సానుకూలమే అయినప్పటికీ, కొత్త, సమర్థమంతమైన నాయకులను ముందుకు తీసుకురావడానికి ప్రత్యామ్నాయం లేదు. మహాత్మా గాంధీ హత్యకు సంబంధించిన భావజాలంపై ఆరోపణలు ఎదుర్కొన్నవారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అభిప్రాయాలను వ్యతిరేకించినవారు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు." అని దీప్కే పేర్కొన్నారు. ఆగస్టు 5, 6 తేదీల్లో ఛత్రపతి శంభాజీనగర్‌లో 'కాక్రోచ్ జనతా పార్టీ' కోర్ కమిటీ సమావేశం జరుగుతుందని అభిజిత్ దీప్కే ప్రకటించారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల ఫలితాలు, ఉద్యమాన్ని సమీక్షించడం, అలాగే భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేయడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దీంతో పాటు సంస్థ భవిష్యత్తు దిశానిర్దేశం, దాని బలోపేతానికి అవసరమైన వ్యూహాలపై కూడా చర్చలు జరుగుతాయి.

# దేశంలోనే తొలిసారి 'ఏఐ' ఇంటర్వ్యూలు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాలకు సులువుగా ఎంపికయ్యేలా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించింది. నైపుణ్యం పోర్టల్‌లో నిర్వహించే ఒక్కో ఏఐ ఇంటర్వ్యూకు గరిష్ఠంగా 10 నిమిషాల సమయం ఉంటుంది. అభ్యర్థులు చదివిన సబ్జెక్టులు, ఎంచుకున్న రంగాలపైనే ఇందులో ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థి ఇచ్చే సమాధానాలను బట్టి ఏఐ వ్యవహరిస్తుంది. ప్రశ్నలకు వేగంగా సమాధానాలు ఇస్తుంటే, ప్రశ్నల సంఖ్య కూడా పెరుగుతుంది. ఒకవేళ అభ్యర్థి తడబడినా, సమాధానాలు చెప్పడంలో జాప్యం చేసినా తక్కువ ప్రశ్నలతోనే ఆ ఇంటర్వ్యూ ముగిసిపోతుంది. అంతేకాకుండా, ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థి అసలైన వ్యక్తా? లేక నకిలీనో? అనేది కూడా ఏఐ సులువుగా పట్టేస్తుంది. అభ్యర్థి వాయిస్ ద్వారా ఈ విషయాన్ని పక్కాగా గుర్తిస్తుంది. ఒక్కో అభ్యర్థికి రెండు ఏఐ ఇంటర్వ్యూలు ఇచ్చేలా పోర్టల్‌లో సదుపాయం కల్పించారు.



**ప్లంబర్ నుంచి బీటెక్ వరకు అందరికీ**

కేవలం ఉన్నత చదువులు చదివిన వారికే కాకుండా, వృత్తి నైపుణ్యాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ఏఐ ఇంటర్వ్యూలు ఉపయోగపడనున్నాయి. ప్లంబర్, మెకానిక్ వంటి వృత్తుల దగ్గరి నుంచి బీటెక్ పూర్తి చేసిన, చదువుతున్న వారి వరకు అందరికీ ఇది లాభదాయకం. ఇందుకోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ 867 జాబ్ రోల్స్ (ఉద్యోగ విభాగాలు) ను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇంటర్వ్యూ పూర్తయిన వెంటనే అభ్యర్థుల లాగిన్‌కు ఒక సర్టిఫికెట్ కూడా వస్తుంది.

**లోపాలు తెలుసుకోవచ్చు**

ఈ ఏఐ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులు తమ బలాలు, బలహీనతలను సులభంగా అంచనా వేసుకోవచ్చు. ఇంటర్వ్యూ పూర్తయ్యాక వచ్చే రిపోర్టులో అభ్యర్థి ఏ విభాగంలో వెనుకబడ్డారు? ఏ అంశంలో మెరుగ్గా ఉన్నారో స్పష్టంగా తెలుస్తుంది. ఒకవేళ ఏవైనా విభాగాల్లో వెనుకబడి ఉంటే ఆందోళన చెందాల్సిన పనిలేదు. అభ్యర్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ అదే వెబ్‌సైట్‌లో ఉచిత శిక్షణ పొందే అవకాశాన్ని కూడా కల్పిస్తోంది.

**ఇక 50 లక్షల టార్గెట్**

ఈ ఏఐ ఇంటర్వ్యూలను నైపుణ్యాభివృద్ధి సంస్థ ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలు చేసి చూసింది. లక్ష ఏఐ ఇంటర్వ్యూలను నిర్వహించగా అద్భుతమైన స్పందన వచ్చింది. 81,874 మంది ఏఐ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో 20,359 మంది ఉద్యోగులు, 7,520 మంది విద్యార్థులు, 53,995 మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ ప్రయోగంలో సానుకూల ఫలితాలు రావడంతో దీని పరిధిని భారీగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో 20 లక్షల ఏఐ ఇంటర్వ్యూల సదుపాయం కల్పించనున్నారు. ఆ తర్వాత రానున్న మూడేళ్ల కాలంలో 50 లక్షల ఏఐ ఇంటర్వ్యూలు నిర్వహించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

**ఇక్కడే రెజ్యూమె తయారీ**

నైపుణ్యం పోర్టల్ కేవలం ఇంటర్వ్యూలకే పరిమితం కాలేదు. ఇది ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి ఒక చక్కని వేదికగా మారనుంది. అభ్యర్థులు తమ విద్యార్హతల ఆధారంగా ఇక్కడే ప్రొఫెషనల్‌గా రెజ్యూమె తయారు చేసుకోవచ్చు. దాన్ని ప్రింట్ కూడా తీసుకోవచ్చు. అలా పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన రెజ్యూమెలు నేరుగా అందులో నమోదైన వివిధ కంపెనీలకు చేరుతాయి. అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూల్లో వారు సాధించిన ప్రతిభను చూసి కంపెనీలు నేరుగా ఆన్‌లైన్‌లోనే ఆఫర్స్ ఇచ్చే సదుపాయం ఇందులో ఉంది. ఆయా కంపెనీల నుంచి వచ్చే ఉద్యోగ సమాచారం నేరుగా అభ్యర్థుల లాగిన్‌కు, వారి వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ రూపంలో వెళ్తుంది.

# వేమండలో '2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం'

**గన్నవరం :** ఉంగుటూరు మండలం వేమండ గ్రామంలో సోమవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అంతకుముందు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గన్నవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో రహదారులు దయనీయ స్థితికి చేరుకున్నాయని విమర్శించారు. గత ఐదేళ్లలో గుడివాడ - కలవపాముల, తరిగొప్పల - మానికొండ తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా మారినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దెబ్బతిన్న రహదారులలో సుమారు 80 శాతం మేర అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వేమండ గ్రామంలో ఇప్పటికే ఆరు సీసీ రోడ్లు, పంచాయతీ కార్యాలయ మరమ్మతులు, వాటర్ ట్యాంక్ మరమ్మతులు, హెడ్ పంప్ ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద రూ.37 లక్షల వ్యయంతో 250 విద్యుత్ స్తంభాల మార్పిడి, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, రూ.12 లక్షలతో వ్యవసాయ విద్యుత్ సేవల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ.1.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. కలవపాముల రహదారి అభివృద్ధికి సుమారు రూ.1.70 కోట్లుఅవసరమవుతున్నాయని, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో మిగిలిన సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులకు కూడా ప్రాధాన్యమిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలు కోరిన ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉంగుటూరు మండల తహసీల్దార్ జలాది విమల కుమారి, ఎంపీడీవో ఈ సత్య కుమార్, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్రబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, తోట నాగభూషణం, కాపుదాసి సునీల్, గన్నవరం ఏఎంసీ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, తేలప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, ఉయ్యూరు మురళి, బెజవాడ నాగేశ్వరరావు, రాజబోయిన శివాజీ, తుమ్మల జగదీష్, యర్రగుంట్ల వినోద్, చల్లగుల్ల సందీప్, కొసరాజు సాయిరాం, పసుపులేటి సుబ్బారావు, కానూళ్ల శ్రీను, పకీరు, పొన్నగంటి బాలకృష్ణ, వెనిగళ్ళ రాము, గంప భీమయ్య, యలమంచిలి దినేష్, మరీదు శ్రీను, శివరాం, తుమ్మల లత, పొట్లూరి భువనేశ్వరి జనసేన నాయకులు చిమట రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'పిల్ విలువైనది'

# మెగా డీఎస్సీపై సీబీఐ విచారణకు హైకోర్టు నిరాకరణ

మెగా డీఎస్సీ-2025 నియామకాలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టులో విచారణ జరిగింది. డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఈ పిల్ దాఖలు చేశారు. అయితే, ఈ పిల్‌పై జోక్యం చేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. పిల్ వేసిన ఉద్దేశంపై న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది.



**బాధితులు నేరుగా ఎందుకు రాలేదు?**

మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా అమలు వల్ల పలువురు అభ్యర్థులు నష్టపోయారని, వారి తరపున తాను ఈ పిల్ వేశానని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పోర్ట్స్ కోటా వల్ల నిజంగానే నష్టపోయిన అభ్యర్థులు ఎవరైనా ఉంటే, వారు నేరుగా కోర్టును ఆశ్రయించాలి కదా అని అడిగింది. వారు స్వయంగా కోర్టుకు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించింది.

**ఆ వాదనతో ఏకీభవించలేం**

కోర్టు ప్రశ్నకు పిటిషనర్ తరపు న్యాయవాది సమాధానం ఇస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేరుగా కోర్టును ఆశ్రయించేందుకు బాధిత అభ్యర్థులు భయపడుతున్నారని చెప్పారు. అందుకే వారి తరపున ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ ఈ పిల్ వేసినట్లు వివరించారు. ఈ వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. బాధితులు కోర్టుకు రావడానికి భయపడుతున్నారనే వాదనతో తాము ఏకీభవించలేమని స్పష్టం చేసింది.

**ఇప్పటికే 335 పిటిషన్లు**

అభ్యర్థులు భయపడుతున్నారన్న వాదన సరికాదని చెప్పేందుకు న్యాయస్థానం ఓ ఉదాహరణ కూడా చెప్పింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్, నియామక ప్రక్రియలను సవాల్ చేస్తూ వివిధ కారణాలతో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 335కు పైగా పిటిషన్లు దాఖలయ్యాయని కోర్టు గుర్తు చేసింది. అలాంటప్పుడు స్పోర్ట్స్ కోటా బాధితులు కూడా నేరుగా వచ్చి తమకు అన్యాయం జరిగిందని ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించింది.

**రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు**

ఈ సందర్భంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాల (పిల్) ఉద్దేశంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పిల్ అనేది విలువైనదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే దాన్ని వినియోగించాలని హితవు పలికింది. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్?ను వినియోగించడానికి అనుమతిస్తే దాని అసలు ఉద్దేశమే దెబ్బతింటుందని కోర్టు వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రయోజనాలతో కూడిన పిటిషన్లను ప్రోత్సహించలేమని పరోక్షంగా స్పష్టం చేసింది.

**వాదనలా? ఉపసంహరణా?**

కోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పిటిషనర్ తరఫు న్యాయవాదికి ధర్మాసనం ఓ సూచన చేసింది. ఈ పిల్‌పై తదుపరి వాదనలు కొనసాగిస్తారా? లేక పిటిషన్‌ను ఉపసంహరించుకుంటారా? అనేది పిటిషనర్ అయిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నుంచి స్పష్టమైన ఇన్ స్ట్రక్షన్స్ తీసుకుని తమ ముందుకు రావాలని న్యాయవాదికి సూచించింది.

## రెండు రాష్ట్రాలు అభివృద్ధి చేశా

-మొదటిపేజీ తరువాయి

అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశామన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశామని, రెండు రాష్ట్రాలు కూడా తానే అభివృద్ధి చేసినట్లు సీఎం పేర్కొన్నారు. 'సంపద పెరిగితే ఉపాధి పెరుగుతుంది. జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే ప్రభుత్వానికి సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. దీనివల్ల 2.4 లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యంగా పని చేస్తున్నాం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. మార్గదర్శి-బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనారిటీలకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి.'

పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేదని, విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903 అని వివరించారు. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరామన్నారు. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గిందని, వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందని సీఎం వివరించారు.

**పొదుపు చేశాం**

వైఎస్సార్సీపీ పాలనలో నీతి ఆయోగ్ నివేదిక చూస్తే జరిగిన ఆర్థిక విధ్వంసం తేటతెల్లం అవుతోందని సీఎం అన్నారు. పెండింగ్ బిల్లులు రూ.48,616 కోట్లు ఉంటే దానిని రూ.29,259 కోట్లకు తగ్గించాగలిగామని సీఎం స్పష్టం చేశారు. 370లోన్లపై చర్చలు జరిపి 1100 కోట్లు ఆదా చెయ్యగలిగామని మెత్తంగా రూ. 8600 కోట్లు పొదుపు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు ఉండేవని సీఎం అన్నారు. ఒక విప్లవం కారణంగా 57 శాతం ఓట్లు వచ్చాయని, 2024లో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఏ గెలిచిందని అన్నారు. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదని, కష్టపడి పనిచేస్తే ఫలితం పది రెట్లు ఉంటుందన్నారు. 2019 వైఎస్సార్సీపీ పాలనలో సంస్థలు రాలేదని వారి హయాంలో బ్రాండ్ ఆంధ్రా దెబ్బతిందని ధ్వజమెత్తారు. మూడు రాజధానులు అంటే షాక్‌కు గురయ్యామని ఎద్దేవా చేశారు.

## 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించనున్నారు. రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు.

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టామన్నారు. పనులన్నీ నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పైప్?లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్?లో ఉంటే ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసుకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలని, అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని పవన్ వెల్లడించారు. నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో ఐదు చోట్ల సీఐఐ ప్రాంతీయ సదస్సులు

-మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షించి, పురోగతి సమీక్షించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్? అధ్యక్షతన, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్?, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంఎస్ఎంఈ, ఎన్నారై శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సభ్యులుగా ఉన్నారు. ప్రోటోకాల్ రిసెప్షన్ వంటి వాటిని పర్యవేక్షణకు అధికార్లతో కమిటీ ఏర్పాటైంది. జీఏడీ (పోల్) ప్రిన్సిపల్ సెక్రటరీ ఛైర్మన్‌గా, కేంద్ర విదేశీ వ్యవహార సంయుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ వీసీఎండీ, ఈడీబీ సీఈఓ, పరిశ్రమల డైరెక్టర్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, టూరిజం వీసీఎండీ, వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, చీఫ్ కమిషనర్ కస్టమ్స్, సీఐఐ ప్రతినిధులు ఇద్దరు సభ్యులుగా ఉన్నారు. దీనికి కన్వీనర్?గా విశాఖ జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు.

సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ కమిటీ, సిటీ బ్యూటీఫికేషన్ కమిటీ, కల్చరల్ కమిటీ, మీడియా పబ్లిసిటీ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీలు ఆయా శాఖాధిపతులు, కార్యదర్శులు అధ్యక్షతన పనిచేయనున్నాయి. ఈ మేరకు ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేస్తూ పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## షెల్ కంపెనీలను సృష్టించడంలో ఈశ్వర్ కీలక పాత్ర

**సిట్ రిమాండ్ రిపోర్ట్‌లో కీలకాంశాలు**

**మద్యం కేసు నిందితుడు ఈశ్వర్‌ను విజయవాడ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టిన సిట్**

**నిందితుడికి ఈ నెల 18 వరకు రిమాండ్**

**గుంటూరు జిల్లా జైలుకు తరలించాలని కోర్టు ఆదేశం**

రాష్ట్రంలో 2019 నుంచి 2024 మధ్య కాలంలో జరిగిన భారీ మద్యం కుంభకోణం డొంక కదులుతోంది. ప్రభుత్వ ఆదాయానికి వేల కోట్ల రూపాయల గండికొడుతూ సాగిన సిండికేట్ కుట్రను సిట్ అధికారులు బయటపెట్టారు. ఈ కేసులో తొమ్మిదో నిందితుడిగా ఉన్న ఈశ్వర్ కిరణ్?కుమార్ రెడ్డిని సోమవారం నాడు శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అతడిని ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఈ నెల 18 వరకు రిమాండ్? విధించింది. ఈ సందర్భంగా నిందితుడి? రిమాండ్ రిపోర్ట్?లో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. 2014-2019 మధ్యకాలంలో మద్యం ఆర్డర్ల కోసం అత్యంత పారదర్శకంగా అమలైన కంప్యూటర్ ఆధారిత 'ఆర్డర్ ఫర్ సప్లై' విధానాన్ని గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రద్దు చేసిందని సిట్ తెలిపింది. దానికి బదులుగా పాత మాన్యువల్ విధానాన్ని తెరపైకి తెచ్చి భారీ కుట్రకు తెరలేపారని పేర్కొంది. దీని ద్వారా ఏళ్ల తరబడి ప్రజలకు అలవాటైన, ప్రముఖ బ్రాండ్లను మార్కెట్ నుంచి మాయం చేశారని వివరించింది. కేవలం తమకు నచ్చిన, సిండికేట్‌కు అనుకూలమైన బ్రాండ్లకే ఆర్డర్లు ఇప్పించుకుని వేల కోట్లు కొల్లగొట్టారంటూ ఆధారాలను సమర్పించింది. వివిధ మద్యం డిస్టిలరీలు, కంపెనీల నుంచి నిందితులు దాదాపు రూ.3500 కోట్ల మేర ముడుపులు వసూలు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని సిట్ వెల్లడించింది. నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేసిన ఈ వేల కోట్లను ఎన్నికల నిధులుగా దారి మళ్లించినట్లు చెప్పింది. తమ వ్యక్తిగత విలాసాలకు వాడుకోవడమే కాకుండా నల్లధనాన్ని వైట్ చేసుకునేందుకు షెల్ కంపెనీల స్థాపనకు మళ్లించినట్లు రిమాండ్ రిపోర్ట్?లో స్పష్టం చేసింది. ఈ భారీ స్కామ్‌లో సిండికేట్‌కు ఏ-9 ఈశ్వర్ కిరణ్?కుమార్ రెడ్డి ఆర్థిక వ్యూహకర్తగా, వెన్నెముకగా వ్యవహరించారని వివరించింది. కిక్ బ్యాక్‌ల సేకరణ, హవాలా మార్గాల ద్వారా నిధుల మళ్లింపు, నల్లధనాన్ని చట్టబద్ధం చేసేందుకు షెల్ కంపెనీలను సృష్టించడంలో ఇతడి పాత్ర అత్యంత కీలకమని వెల్లడించింది. మద్యం కిక్ బ్యాక్‌ల ద్వారా అక్రమంగా సంపాదించిన సొమ్మును దారి మళ్లించేందుకు నిందితులు పకడ్బందీ వ్యూహం రచించారని పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగం, సినిమా నిర్మాణ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టారని తెలిపింది. ముఖ్యంగా దుబాయ్‌లో నిందితుడు ఈశ్వర్ భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టినట్లు సిట్‌కు పక్కా ఆధారాలు లభించాయి.

## ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి అరెస్టును ఖండించిన హొళగుంద వైఎస్సార్సీపీ నాయకులు



**హొళగుంద, ఆగస్టు 4 ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి అరెస్టును హొళగుంద మండల వైఎస్సార్సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం హొళగుంద మండల కేంద్రంలోని ఎల్బీ ఫంక్షన్ హాల్లో వైఎస్సార్సీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత శనివారం రాత్రి చిప్పగిరి మండలం నేమకల్లు, సంగల గ్రామాల్లో వైఎస్సార్సీపీ – టీడీపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణను రాజకీయంగా వక్రీకరించి, ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి మరియు ఆయన తనయుడు చంద్రశేఖర్‌లపై తప్పుడు ఆరోపణలతో అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాజకీయం కోసమే అర్ధరాత్రి వేళ ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. మహిళల పట్ల వైఎస్సార్సీపీ పార్టీకి, పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిలకు ఎల్లప్పుడూ అత్యంత గౌరవం ఉందని, తమ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యత లభించిందని స్పష్టం చేశారు. వైకుంఠం జ్యోతి మెప్పు కోసమే నాగరాజు తన సొంత భార్య గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించాడని, దీనికి సంబంధించిన ఆధారాలు, వీడియోలు ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, నాయకులు శేషప్ప, తవాఫ్,కృష్ణయ్య, వెంకటేష్, పంపపతి, రఫీక్, రహమతుల్లా, ఆసిఫ్, ఉమర్, ముజేమిల్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి ఆరు నెలల జైలు

--రూ.1 లక్ష జరిమానా..
--ఫిర్యాదుదారుకు రూ.8 లక్షల నష్టపరిహారం..
--ప్రత్తిపాడు న్యాయస్థానం ఆదేశం



**కాకినాడ జిల్లా ఆగస్టు 04(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి ప్రత్తిపాడు న్యాయస్థానం ఆరు నెలల జైలు శిక్ష విధించింది. సీసీ నంబర్ 110/2019గా నమోదైన కేసులో సుదీర్ఘ వాదనలు విన్న న్యాయస్థానం ఫిర్యాదుదారు తరఫు న్యాయవాది పలివెల నాగేంద్రరాజు వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించింది. అలాగే ఫిర్యాదుదారు బలువు మల్లేశ్వరరావుకు రూ.8 లక్షల నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది

## విద్యార్థుల కోసం సౌండ్ సిస్టమును బహుమతిగా ఇచ్చిన బదినేహాల్ గ్రామ పెద్దలు బి లక్ష్మిరెడ్డి



**కౌతాళం,ఆగస్టు 04 ప్రజా జ్యోతి**బి.లక్ష్మి రెడ్డి బదినే హాల్ గ్రామ వాస్తవ్యులైన కన్నడ ప్రాథమిక పాఠశాల కుంటనహాల్ గ్రామం పాఠశాలకు అత్యుత్తమమైన సౌండ్ సిస్టం స్పీకర్ మరియు మౌత్ పీసును పాఠశాలకు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఇందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన హెచ్. హనుమంత రెడ్డి మరియు పాఠశాల చైర్మన్ తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది . మీ అమూల్యమైన సహాయ సహకారం ఎల్లప్పుడూ మా పాఠశాలకు ఉండాలని కోరుకుంటున్నాము అని వారు ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దహ్యాటలో ఘనంగా శ్రీ కొల్లాపూరమ్మ, బంగారమ్మల కుంభోత్సవం





**హొళగుంద,ఆగస్టు 04,ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రీ కొల్లాపూరమ్మ, శ్రీ బంగారమ్మల కుంభోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహం నడుమ జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పవిత్ర గంగాపూజతో వేడుకలను ప్రారంభించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో కుంభాలను ధరించి ఆలయాల చుట్టూ మంగళవాయిద్యాలతో ఊరేగించారు. బీరప్ప డోళ్ల విన్యాసాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఊరేగింపు కోలాహలంగా సాగింది.?అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, మహామంగళ నైవేద్య సమర్పణలు గావించారు. గ్రామంలోని గృహిణులు నిష్ఠతో తయారు చేసిన పిండివంటలను నైవేద్యంగా నివేదించి, దివ్య హారతులను అర్పించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని భక్తులు అమ్మవార్లను వేడుకున్నారు.?ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచి నీరు అందించడంలో అధికారులు విఫలం



**నంద్యాల డోన్ :ఆగస్టు=04 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా డోన్ మండలం ఎద్దుపెంట గ్రామం దళిత కాలనీ వాసులకు మంచి నీరు కోసం 3నెలలు నుండి అవస్థలుపడుతున్నారు పరిష్కారం చేయడం లో అధికారులు విఫలం, టీడీపీ వాళ్ళు కి బిల్లుల కోసం ట్యాంకర్లు తో అరకొర గా సరఫరా! శాశ్వత పరిష్కారం కోసం సిపిఐ సచివాలయం ముట్టడి నీటి సమస్య పరిష్కారం చేయకపోతే డోన్ మండల ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తాం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, నారాయణ డిమాండ్. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, సిపిఐ నాయకులు కోయాలకొండ నాగరాజు, రైతు సంఘము కార్యదర్శి వరదరాజులు, ఎఐవైఎఫ్ పృథ్వీ కుమార్, గ్రామ సీనియర్ నాయకులు ఓబుళపురం వెంకట్రాముడు, జయరాముడు, సొంటే సుధాకర్, యాపదీన్నె శాఖ కార్యదర్శి పాపా రాయుడు, తదితరులు పాలొగొన్నారు

## బంధార్ల పల్లె గ్రామంలో టిడిపి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న. నంద్యాల రామేశ్వర్ రెడ్డి

యాతం కళ్యాణ్ రెడ్డి.



**బనగానపల్లె (కొలిమిగుండ్ల) :ఆగస్టు=04 ప్రజాజ్యోతి** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బందార్లపల్లె గ్రామంలో మంగళవారం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కస్టర్ ఇన్చార్జి నంద్యాల రామేశ్వర్ రెడ్డి. బందార్ల పల్లె టిడిపి సీనియర్ నాయకుడు యాతం కళ్యాణ్ రెడ్డి. గొడ్డేటి రాజారెడ్డి. కలిసి వారు ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు యాతం కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో కంటే కూటమి ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు అంబటి వివేకానందరెడ్డి. బి రవి ప్రకాష్ రెడ్డి. నంద్యాల ప్రసాద్ .టిడిపి బూత్ 28. ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి. బూత్ 27 ఇంచార్జ సంజీవరాయుడు . శివాజీ. వీరాంజి. మాధవ.టిడిపి నాయకులు .కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల జిల్లా మహానంది దేవస్థానం నూతన చైర్మన్‌గా నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.




**నంద్యాల (శ్రీశైలం)ఆగస్టు=04 ప్రజాజ్యోతి** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 12 మంది పాలక మండలి సభ్యులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రమాణం చేశారు. ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు, అధికారులు, ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం వైభవంగా జరిగింది.

## యస్ టి హక్కుల సాధన కోసం ఈనెల 14 మహనిరసన



**నంద్యాల (ప్యాపీలి):ఆగస్టు=04 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా:వాల్మీకుల యస్ టి హక్కుల సాధన కోసం ఉద్యమం మరింత ఉధృతం కానుంది. పాలకుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల ఆగస్టు 14న ప్యాపీలి జాతీయ రహదారిపై మహా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంవి ఆర్ పి యస్(జై వాల్మీకి) నాయకులు ప్రకటించారు. ఈ మేరకు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టి కరపత్రాలను విడుదల చేశారు. వాల్మీకులందరూ కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వాల్మీకుల ఆత్మగౌరవం, యస్ టి హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి ప్రతి వాల్మీకి అండగా నిలవాలని నాయకులు కోరారు. ఈ మహా నిరసన ద్వారా ప్రభుత్వానికి తమ న్యాయమైన డిమాండ్లను గట్టిగా వినిపిస్తామని స్పష్టం చేశారు.।

## సికిల్ సెల్‌తో పోరాడుతున్న చిన్నారికి దళిత సంఘం అండ

వైద్య ఖర్చులకు నగదు సాయం.. పండ్ల పంపిణీతో చిన్నారికి ధైర్యం
టేకుల బోరులో దళిత సంఘం నాయకుల సేవ స్ఫూర్తి



**కూనవరం, ఆగస్టు 4: ప్రజా జ్యోతి** టేకులబోరు గ్రామానికి చెందిన బుడిపిటి మీనాక్షి సికిల్ సెల్‌ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న దళిత సంఘం నాయకులు మానవత్వంతో స్పందించి ఆమెకు అండగా నిలిచారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని గుర్తించి, బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,000 నగదు సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆరోగ్యానికి అవసరమైన పౌష్టికాహారం, తాజా పండ్లను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారి పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దళిత సంఘం నాయకుల సహాయానికి బాలిక తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ కష్టకాలంలో అండగా నిలిచిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు మోతుకూరి వెంకన్న, ఎడ్ల గణేష్ కుమార్, ఎడ్ల రాంబాబు, దాసరి బాబురావు, సూరం సీతయ్య, నాచుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలోకి సంగమేశ్వరం ఆలయం.. 8 నెలల తర్వాతే దర్శనం.



**నంద్యాల:ఆగస్టు=04 ప్రజాజ్యోతి** సోమశిల,శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్స్‌లో ఉన్న సంగమేశ్వరం దేవాలయం మళ్లీ జలాధివాసానికి చేరువవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టో నీటి మట్టం 849.6 అడుగులు ఉంది. నీటి మట్టం 841 అడుగులకు చేరగానే ఆలయ గర్భగుడిలోకి నీరు ప్రవేశిస్తుంది. 867 అడుగులకు చేరితే ఆలయం పూర్తిగా నీటిలో మునిగిపోతుంది. దీంతో భక్తులకు స్వామివారి దర్శనం నిలిచిపోనుండగా సుమారు 8 నెలల తర్వాత నీటి మట్టం తగ్గిన అనంతరం మాత్రమే మళ్లీ దర్శనం లభించే అవకాశం ఉంది. ఈ ఆలయం ప్రత్యేకత ఏమిటంటే శ్రీశైలం జలాశయం నీటి మట్టాన్ని బట్టి ప్రతి ఏడాది కొన్ని నెలలు నీటిలో మునిగిపోతుంది. నీటి మట్టం తగ్గిన తర్వాత ఆలయం తిరిగి బయటకు వచ్చాక భక్తులకు దర్శనానికి తెరుస్తారు...

## టంగుటూరు పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాటసాని జయమ్మ



**బనగానపల్లె:ఆగస్టు=04 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం టంగుటూరు పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ ఆమెవెంట శివయ్య,సురేష్ కుమార్ రెడ్డి,మహానంది రెడ్డి,తదితరులు పాల్గోన్నారు

## ఇంటింటా ప్రచారానికి విశేష స్పందన..

ఎన్డీఏ కూటమి సంక్షేమ పథకాలపై ప్రజల్లో సానుకూల స్పందన
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ ప్రచారం
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరణ
మొదటి రోజు ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ



**కూనవరం, ఆగస్టు 4: ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కూనవరం గ్రామంలో బూత్ నెంబర్ 324 గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తూ గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ప్రచార కార్యక్రమం తొలి రోజున ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ విశేష స్పందన అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం రానున్న రోజుల్లో కూడా కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.

## శిశు రక్షణకు తొలిమెట్టు..
## తల్లిపాలే అమృతం!

**సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి**

**తల్లిపాల వారోత్సవాలపై విస్తృత ప్రచారం చేయాలి**

**జిల్లా మహిళా అభివృద్ధి, సాధికారిత అధికారిణి ఉమా**



ఎటపాకలో అంగన్వాడీ కార్యకర్తల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా మహిళా అభివృద్ధి మరియు సాధికారిత అధికారిణి ఉమా



ఎటపాకలో నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తల అవగాహన సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు

**ఎటపాక, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సీడీపీఓ అరుణ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా మహిళా అభివృద్ధి మరియు సాధికారిత అధికారిణి ఉమా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ కాల్స్, నవచేతన యాప్ వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతికతను ఉపయోగిస్తూ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని కోరారు. అలాగే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అందించే ప్రయోజనాలపై గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి తల్లి తన శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించేలా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమా, పి.డి (ఐ.సి.డి.ఎస్), అరుణ, సి.డి.పి.ఓ (ఎటపాక), మల్లిక, సి.డి.పి.ఓ (కూనవరం), రాధ (సూపర్‌వైజర్)మరియు అంగన్వాడీ సూపర్‌వైజర్లు, వివిధ గ్రామాల కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భవిష్యత్తు ఎటు?

సమాజంలో అన్యాయాలను ప్రశ్నించే కలం... తన హక్కుల దగ్గరకు వచ్చేసరికి ఎందుకు మౌనం వహిస్తోంది? సమాజానికి నాలుగో స్తంభంగా నిలబడి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే విలేఖరుల జీవితాల్లో ఇప్పటికీ అభద్రతాభావం వీడలేదు. ఈ క్రమంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్భవించిన అనేక యూనియన్లు, సంఘాల తీరుపై పరిశీలన చేయండి

**వాడుకునే నాయకత్వమా... అండగా నిలిచే తోడ్పాటా?**

జర్నలిస్టుల సమైక్యతను, శక్తిని కేవలం తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే వర్గాలు ఒకవైపు ఉంటే... క్షేత్రస్థాయిలో విలేఖరులు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యల పరిష్కారం కోసం నిశ్శబ్దంగా పోరాడేవారు మరొకవైపు ఉన్నారు.

**పదవులు, ప్రాభవం కోసమేనా?:** కొంతమంది నాయకులు జర్నలిస్టుల ఐక్యతను చూపించి తమ సొంత పనులు చక్కబెట్టుకోవడానికి, సొంత గుర్తింపు పొందేందుకే సంఘాలను పరిమితం చేస్తున్న విషయం మీకు తెలిసిందే.

**నిజమైన సంక్షేమం ఎక్కడ?:** హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పని ప్రదేశంలో భద్రత, వేతన జీవులుగా సరైన రక్షణ వంటి కీలక విషయాల్లో ఎంతమంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనేది ప్రశ్నార్థకమే.

**జర్నలిస్టులు ఆలోచించాల్సిన ముఖ్యాంశాలు**

"సమాజ హితం కోరే పత్రికారంగం... ముందుగా తనను తాను కాపాడుకోవాలి. ఆ సాధన సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంతోనే మొదలవుతుంది."

**నాయకత్వ చిత్తశుద్ధిని గుర్తించండి:** నినాదాలు ఇవ్వడానికే పరిమితమయ్యారా లేక కష్టకాలంలో నిలబడి తోడ్పాటునందిస్తున్నారా?

**వ్యక్తిగత అజెండాలను తిరస్కరించండి:** యూనియన్ల వేదికగా సొంత లాభాలు పొందే ప్రయత్నాలను జర్నలిస్టులంతా ఏకమై ప్రశ్నించాలి.

**సంక్షేమమే ప్రామాణికం:** ఏ సంఘం అయితే జర్నలిస్టుల వృత్తిపరమైన, కుటుంబపరమైన భద్రతకు ప్రాధాన్యత ఇస్తుందో ఆ వైపే నిలబడాలి.

**తీర్పు జర్నలిస్టుల చేతుల్లోనే!**

సంఘాలు, నాయకులు మారవచ్చు... కానీ జర్నలిస్టుల సంక్షేమం మరియు ఆత్మగౌరవం నిరంతరం కాపాడబడాలి.బలంగానో వాడుకునే వారి వైపు ఉంటారా... లేదా మీ కష్టంలో తోడుగా ఉంటూ, ప్రతి సమస్యపై నిజాయితీగా పోరాడే వారి వైపు ఉంటారా?

ఇది కేవలం ఒక ప్రశ్న మాత్రమే కాదు... ప్రతి జర్నలిస్టు చేసుకోవాల్సిన ఆత్మపరిశీలన!

## కడప - కర్నూలు జాతీయ రహదారిపై చెన్నూరులో సర్వీస్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని ఛైర్మన్‌కు పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారు లేఖ...

**సానుకూలంగా స్పందించిన ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్**




ప్రస్తుతం చెన్నూరు పట్టణం లో జనాభా గణనీయంగా పెరిగిందని సర్వీస్ రోడ్లు , బస్ షెల్టర్స్ మరియు డ్రైనేజీలు లేకపోవడం వల్ల పలు రోడ్డు ప్రమాదాలు సంభవించాయని లేఖలో పేర్కొన్న అవినాష్ రెడ్డి గారు... ప్రమాదాలను తగ్గించేందుకు ఈ అంశం పై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సంతోష్ కుమార్ యాదవ్ గారిని అభ్యర్థించిన వైయస్ అవినాష్ రెడ్డి గారు అవినాష్ రెడ్డి గారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ గారు....

కమలాపురం, ముద్దనూరు స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్ నిలుపుదల పరిశీలనలో ఉంది: కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి రైల్వే శాఖ స్పష్టత...కమలాపురం, ముద్దనూరు రైల్వే స్టేషన్లలో తిరుమల ఎక్స్ ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) హాల్టింగ్ (నిలుపుదల) ఏర్పాటు చేయాలని కోరుతూ కడప పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి గారు సమర్పించిన విజ్ఞప్తిపై గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా స్పందించారు. ఈ మేరకు ఆయన ఎంపీ గారికి అధికారికంగా లేఖ ద్వారా సమాచారం అందించారు.ప్రయాణీకుల సౌకర్యార్థం తిరుమల ఎక్స్ ప్రెస్ కు ఈ రెండు స్టేషన్లలో స్టాపేజ్ కల్పించే అంశాన్ని పరిశీలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఎంపీ గారు వ్యక్తచేసిన ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రతిపాదనను డివిజన్ స్థాయిలో ఆమోదించి, తదుపరి పరిశీలన కోసం హెడ్‌క్వార్టర్స్ కు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. రైల్వే బోర్డు నిబంధనలకు అనుగుణంగా తదుపరి ప్రణాళికల్లో దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని రైల్వే యంత్రాంగం స్పష్టం చేసింది....

# 40 నిముషాల్లోనే శ్రీవారి దర్శనం. కేవలం పసి పిల్లలు?ఉన్న వారికే




**నంద్యాల (తిరుమల): ఆగస్టు=04ప్రజాజ్యోతి** నమ్మలేక పోతున్నారా.. అయినా ఇది నిజం. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే.పసి పిల్లల తల్లీ దండ్రులకు శిశు దర్శనం పేరుతో కేవలం 40 నిముషాల్లోనే స్వామి వారిని దర్శించుకునే భాగ్యం కల్పించింది తిరుమల తిరుపతి దేవస్థానం.ఎలాంటి రుసుము లేకుండా,ఆన్లైన్ బుకింగ్ టోకెన్లు లేకుండానే ఈ సౌకర్యం పొందే అవకాశం వుంది.శిశు దర్శనానికి వెళ్లే దంపతులకు ఒక సంవత్సరంలోపు పిల్లలు ఉండాలి. చిన్నారితో పాటుగా తల్లీ తండ్రికి దర్శనానికి అనుమతిస్తారు. ఒకవేళ వారికి 12 ఏళ్ళ లోపు పిల్లలుంటే వారికి కూడా అనుమతి ఉంటుంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6గంటల లోపు 'సుపథం ' మార్గం ద్వారా లోపలికి అనుమతిస్తారు. ఇందుకోసం సుపథం వద్దకు వెళ్లి శిశువు బర్త్ సర్టిఫికెట్ లేదా హాస్పిటల్ డిశ్చార్జ్ సమ్మరీ లెటర్ చూపిస్తే చాలు.దీనికి షరతులు వర్తిస్తాయి. టీటీడి నిబంధనల ప్రకారం సంప్రదాయ దుస్తులు ధరించాల్సి ఉంటుంది. 40 నిముషాల్లో దర్శనం పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది కనుక సుపథం వద్దకు ఎంత త్వరగా చేరుకుంటే అంత మంచిది. శిశువుకు ఇబ్బంది కలగకుండా పాలు, డైపర్స్, మంచి నీళ్లు తీసుకొని వెళ్లేందుకు అనుమతి ఇస్తారు. పూర్తి వివరాల కోసం టీటీడీ హెల్ప్ లైన్ నెంబర్ 0877-2233333 కు కాల్ చేయాలని అధికారులు తెలిపారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రిహాబిలిటేషన్ సెంటర్‌లో పంపిణీ కార్యక్రమం**

**ఎంఆర్వో ధర్మేంద్ర ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం**

**వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అధికారుల హామీ**





**కూనవరం, ఆగస్టు 4: ప్రజా జ్యోతి** గోదావరి వరదల కారణంగా కూనవరం ఉదయభాస్కర కాలనీకి చెందిన వరద నిర్వాసితులు తలదాచుకున్న రిహాబిలిటేషన్ సెంటర్‌లో మంగళవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఉల్లిపాయలు, బంగాళదుంపలు, వంటనూనె ప్యాకెట్లు, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చెల్లాయమ్మ, ఎంపీడీవో ఆశీర్వాదం, స్పెషల్ ఆఫీసర్ జగన్నాథం, వీఆర్వో రాజారాం, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కూనవరం గ్రామ శాఖ నాయకులు పాల్గొని వరద బాధితులకు సరుకులను అందజేశారు. అధికారులు బాధితులకు అవసరమైన అన్ని సహాయ చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి

**పోదూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్.**



**పోదూరు. ప్రజాజ్యోతి. ఆగస్టు 4.** మండలంలోని గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లభ్యమవుతున్న ఆరోగ్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పోదూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పోదూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం తహసీల్దార్ సందర్శించారు. జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ తో కలిసి తహసీల్దార్ పరిశీలించారు. ఫార్మసీలో పాముకాటుకు వేసే ఇంజక్షన్ యాంటీవీనం మరియు కుక్క కాటుకు వేసే యాంటీ రాబిస్ ఇంజక్షన్ స్టాక్ ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా తహసీల్దార్

**సయ్యద్ మౌలానా ఫాజిల్. మాట్లాడుతూ**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య సేవలు ను రోగులు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లలు తల్లితండ్రులు వినియోగించుకోవాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో వైద్య ఆరోగ్య సేవలు పై సమీక్ష జరిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణి స్త్రీలు కు పరీక్షలు సురక్షితమైన కాన్పులు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చిన్నపిల్లలు కు వ్యాధినిరోధక టీకాలు క్యాన్సర్ చికిత్స కోసం ప్రాథమిక పరీక్షలు చేసి ఉన్నత వైద్యసేవలు కు అంకాలజీ యూనిట్ ( క్యాన్సర్ చికిత్స చేసే సర్వ జనని ప్రభుత్వ ఆసుపత్రి) కి పంపించడం జరుగుతున్నదని వారు తహసీల్దార్ కు తెలిపారు. పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుచున్న వైద్య ఆరోగ్య సేవలు పై తహసీల్దార్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆరోగ్య కేంద్రం పరిసరాలు మరింత పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకో వలసిందిగా మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ ఇనస్పెక్టర్ కె రాంబాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. మణిత్యాగి డా ఎస్ శ్రీ వాసవి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె యస్ రమేష్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ వీఆర్వోలు చలం, వర్మ, పి హెచ్ ఎన్ ఎస్ మీరమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు సి హెచ్ పద్మ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

--ఏలేశ్వరం మండలంలో 29 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కిట్లు అందజేత

--పుస్తకాలు,బ్యాగులు,యూనిఫామ్,షూస్ పంపిణీ



**కాకినాడ జిల్లా ఆగస్టు 4 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండల పరిధిలోని 29 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతుల మీదుగా కిట్లను అందజేశారు.విద్యామిత్ర కిట్లలో భాగంగా పుస్తకాలు,పాఠశాల బ్యాగులు,యూనిఫామ్, షూస్ పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,వారికి అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.భోజనం నాణ్యత,రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు,పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈవో అబ్బాయి,నాయకులు పలివెల శ్రీనివాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నదాతకు పస్తులు..!







## ఆరు నెలలుగా మూతపడిన రైతు క్యాంటీన్ -పునరుద్ధరించాలని రైతుల డిమాండ్

**ఎమ్మిగనూరు, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు క్యాంటీన్ మూతపడటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పెద్దకడు బూరు, దేవనకొండ మండలాలకు చెందిన రైతులు తాము పండించిన పంటలను విక్రయించేందుకు నిత్యం వ్యవసాయ మార్కెట్ యార్డుకు వస్తుంటారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డులో రైతు క్యాంటీన్ ద్వారా రైతులకు ఉచితంగా భోజన సదుపాయం కల్పించేవారు. అయితే గత ఆరు నెలలుగా రైతు క్యాంటీన్ మూతపడటంతో రైతులు భోజనం కోసం ఇబ్బందులు పడుతున్నారు. బయట హోటళ్లలో భోజనం చేయాలంటే అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, మార్కెట్ యార్డు అధికారులు తక్షణమే చొరవ తీసుకుని రైతు క్యాంటీన్‌ను పునరుద్ధరించాలని రైతులు చెన్నయ్య, ఉరుకుందు కోరుతున్నారు.

**అధికారి వివరణ:-**

రైతు క్యాంటీన్ మూతపడిన విషయంపై మార్కెట్ యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శిని వివరణ కోరగా, తాను వారం రోజుల క్రితమే కొత్తగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. క్యాంటీన్ మూతపడటానికి గల కారణాలను తెలుసుకుని, రైతు క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన ప్రత్యామ్నాయ పంటల సాగుపై శిక్షణ

**ఎమ్మిగనూర్,ఓర్వకల్లు, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి ):** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఓర్వకల్లు మండలంలోని లద్దిపల్లె మరియు నన్నూరు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం మరియు "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి పి.ఎల్. వరలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి, మండల వ్యవసాయాధికారి మధుమతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, ఓర్వకల్లు మండలంలో ఈ సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే సుమారు 46 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జూలై నెలలో ఏర్పడిన దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి పంట ఎదుగుదల మందగించి, మొక్కల ఎత్తు కేవలం ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల వరకు మాత్రమే పెరిగిందని, అలాగే పూత, కాయల ఏర్పాటుపై ప్రతికూల ప్రభావం కనిపిస్తోందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాత్కాలిక ఉపశమన చర్యగా 19:19:19 ఎరువును లీటరు నీటికి 5 గ్రాములు లేదా 13:0:45 ఎరువును లీటరు నీటికి 5 గ్రాములు లేదా 2 శాతం యూరియా ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. రక్షక నీటి తడులు అందుబాటులో ఉన్న రైతులు అవసరాన్ని బట్టి తడులు అందించి పంటను కాపాడుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి పి.ఎల్. వరలక్ష్మి మాట్లాడుతూ, పంటల బీమా నమోదు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించినట్లు తెలిపారు. వాతావరణ ఆధారిత పత్తి బీమా గడువు జూలై 31తో ముగిసినప్పటికీ, ఇతర పంటలు సాగు చేసిన రైతులు ఆగస్టు 15లోపు పంటల బీమా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో పత్తి మొలకెత్తని ఖాళీ ప్రదేశాల్లో నవధాన్యాల విత్తనాలను బీజామృతం, చెరువు మట్టి, బూడిదతో విత్తన శుద్ధి చేసి చల్లాలని సూచించారు.




వర్షాలు కురిసిన తర్వాత ఇవి మొలకెత్తి అనంతరం భూమిలో కలవడం ద్వారా నేల సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. నవధాన్యాల విత్తనాలు అవసరమైన రైతులు సంబంధిత గ్రామంలోని జేబీఎన్ఎఫ్ (జబీన్ఫ్ ) సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు (పింక్ బొల్లవరం ) ఉనికిని ముందుగానే గుర్తించేందుకు ఎకరానికి ఆరు ఫెరోమోన్ (లింగాకర్షక) ట్రాప్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షాలు కురిసినట్లయితే ఖాళీగా ఉన్న పొలాల్లో సజ్జ, కొర్ర, స్వల్పకాలిక కంది రకాలు సాగు చేయవచ్చని, అలాగే కందిలో అంతరపంటగా సజ్జ లేదా కొర్ర వేసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబరులో జొన్న, అక్టోబరులో కుసుమ మరియు శనగ పంటలను సాగు చేయవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భాగస్వామ్యం కావాలి....!





### వరద సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొనాలి..!

**వి.ఆర్.పురం,ఆగస్టు4(ప్రజాజ్యోతి ప్రతినిధి)** గోదావరి, శబరి, వరద సహాయక,చర్యల్లో డి.ఆర్.డి.ఏ,సిబ్బంది, భాగస్వామ్యం కావాలని,వి.ఓ.ఏ,లకు పీ.డీ డాక్టర్ దాసరి రత్నాకర్,ఆదేశాలు జారీచేశారు.మంగళవారం,మండల కేంద్రంలోని,రేఖపల్లి, మహిళా సమాఖ్య కార్యాలయంలో, సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, పి.డి,డాక్టర్ రత్నాకర్, మాట్లాడుతూ, గోదావరి, వరదలతో ముంపునకు గురైన గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయకచర్యల్లో డి.ఆర్.డి.ఏ, సిబ్బంది, క్లస్టర్ కో ఆర్డినేటర్లు (సి.సిలు),గ్రామ సమాఖ్యల వి.ఓ.ఏ,లు, తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని, సూచించారు.వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టే సహాయ కచర్యల్లో క్రమ శిక్షణతో పాల్గొనాలని సూచించారు.వరదల అనంతరం గ్రామాల్లో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతికుటుంబం శుద్ధమైన తాగునీటిని వినియోగించేలా చైతన్యం తీసుకురావాలని కోరారు.ఈ నెలలో నిర్వహించే అన్ని స్వయంసహాయక సంఘాల సమావేశాల్లో ఆరోగ్యం, పోషణ,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుద్ధ్యంపై తప్పనిసరిగా చర్చించి సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వరదప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వంఅందిస్తున్న నిత్యావసర సరుకులు అర్హులైన ప్రజలకు సకాలంలో చేరేలా సంబంధిత శాఖలఅధికారులతో సమన్వయం చేసుకుని క్లస్టర్ సీ.సీ.లు, వి.ఓ.ఏ,లు పూర్తి సహకారం అందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాధి అవకాశాలను విస్తరించేందుకు డిజిటల్ ఎం.సి.పీ, ద్వారా మాత్రమే రుణాలుమంజూరు చేయాలని పేర్కొన్నారు. సభ్యులకు అందించే రుణాలు,వారి పొదుపులు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా 'మన డబ్బులు--మన లెక్కలు' యాప్‌పై ప్రతిసభ్యునికి సమగ్ర అవగాహన కల్పించాలని డీ.ఆర్.డీ.ఏ, సిబ్బందిని ఆదేశించారు.పోలవరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో వెదురుకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మండలంలో వెదురుసాగుకు ఆసక్తిఉన్న రైతులను పెద్దఎత్తున గుర్తించి, వెదురుపెంపకాన్ని ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ డా. దాసరి రత్నాకర్‌తో పాటు మండల వెలుగు సిబ్బంది,క్లస్టర్ సీ.సీ.లు, గ్రామ సమాఖ్యల వీఓఏలు పాల్గొన్నారు.

## పోరాడుదాం..! సాధిద్దాం..!

**ఆదివాసీ హక్కులు,చట్టాల అమలుకై ఉద్యమిద్దాం..!**

**7న సభ,8న మన్యం బంద్,9న ఆదివాసీ దినోత్సవాన్ని జరుపు కుందాం..!**

**ఆదివాసి సమాజం కదలాలి.**

**ఐక్యవేదిక సంఘాలపిలుపు..!**



**వి.ఆర్.పురం,ఆగస్ట్ 4(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోరాడుదాం,సాధిద్దాం, ఆదివాసి ఉద్యోగ, ఉపాధ్యాయనియామక చట్టంచేయాలని,1/70 చట్ట పరిరక్షణ కోసం ఈనెల 7న పాడేరులో జరిగేసభకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, 8న జరిగే మన్యంబందును జయప్రదం చేయాలని, అదేవిధంగా ఆగస్టు9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయడం కోసం ఆదివాసీ సమాజమంతా కలిసి రావాలని,వరరామచంద్రాపురం, మండలం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.మంగళవారం, రేఖపల్లి,ఎం.పి.డి.వో, కార్యాలయం మీటింగ్ హాల్ ప్రాంగాణంలో జరిగినఆదివాసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఐక్యఉద్యమాలు చేస్తేనే మనహక్కులుచట్టాలు కాపాడబడతాయని అన్నారు. ఈసమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్,పూనెం ప్రదీప్ కుమార్,కారంసుందరయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పాయం లక్షణ్ రావు,పొడియం రాజు,కూర చిట్టిబాబు,నాయక పోడు సంఘం నాయకులు చిక్కాల బాలకృష్ణ, (బాలు )వీర్ల శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సోడి నాగేశ్వర్ రావు,పులి బొజ్జి,కారం సత్తి బాబు,తదితరులు పాల్గొన్నారు

## సమస్యల వలయంలో పశువైద్యశాల

పెచ్చులూడుతున్న పైకప్పు



**ఎమ్మిగనూరు,ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కడివెళ్ల గ్రామంలోని పశు వైద్యశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ఆ భవనం ఏసమయంలోనైనా కూలిపోవచు అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడంతో పైకప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్నాయి. దీంతో కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్యశాలలు రైతులకు, పశుపోషకులకు ఎంతో కీలకమైన సేవలు అందిస్తున్నప్పటికీ, కడివెళ్ల పశు వైద్యశాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీస వసతులు కల్పించడంతో పాటు భవనానికి మరమ్మతులు చేపట్టి, పశు వైద్యశాల పేరుతో స్పష్టమైన బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, ప్రజా సంఘాల కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యశాల భవనాన్ని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టి సిబ్బందికి, పశుపోషకులకు భద్రత కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పోలవరం జిల్లా-వరద ప్రాంతంలోని ప్రజల అభిప్రాయాలు..!



**వి.ఆర్.పురం,ఆగస్టు4(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరరామచంద్రాపురం, మండలం ధర్మశాలగూడెం గ్రామానికి చెందిన,ఎస్ దులమ్మ, గోదావరి వరదల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం అందించిన సహాయంపై సంతృప్తి వ్యక్తం చేశారు.దుర్గమ్మ మాట్లాడుతూ, "నాకు పింఛన్ ఇంటికే తీసుకొచ్చి ఇచ్చారని, సంతోషం వ్యక్తం చేసింది.రేషన్ కార్డు ఉన్నప్పటికీ అదనంగా బియ్యం అందించారని,మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయం చేశారని తెలిపారు.అదనంగా కందిపప్పు బంగాళదుంపలు, నూనె,ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను అందించారని చెప్పారు.వరదల సమయంలో సరుకులు సమయానికి అందాయని, రాకపోకలకు పడవలు ఏర్పాటు చేశారనిఆమె పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా కూడాబాగానే ఉందని తెలిపారు. అధికారుల స్పందనపై ఆమె మాట్లాడుతూ, తెల్లారేదాకా నైట్ డ్యూటీ చేశారని, స్థానికంగా ఇక్కడే ఉండి సహాయ సహకారాలు అందించారని, వివరించారు. చివరగా గ్రామ ప్రజలంతా ప్రభుత్వ సహాయ చర్యలపై సంతృప్తిగా ఉన్నామని దుర్గమ్మ తెలిపారు.

**పెద్దమట్టిపల్లి గ్రామం -- జి. గంగమ్మ..!**

అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు చాలా మంచివిగా ఉన్నాయని, పౌష్టికాహారం,గుడ్లు,పాలు,ఇతర అవసరమైన పోషకాహార పదార్థాలు క్రమంతప్పకుండా అందిస్తున్నారని,సూచించారు. సిబ్బందిఎంతో శ్రద్ధగాసేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పోషకాహార కార్యక్రమాలు మాకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల దేవర వేడుకలు



**ఎమ్మిగనూరు, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో గ్రామదేవతలు సుంకులమ్మ, కందనాతి మారెమ్మ అమ్మవార్ల దేవర వేడుకలు మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచే గ్రామంలోని మహిళలు, భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకుని వరుసగా అమ్మవారి ఆలయానికి బయలుదేరారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. వెంకటగిరి గ్రామంలో ఏటా రెండుసార్లు దేవర వేడుకలు నిర్వహిస్తామని గ్రామస్థులు తెలిపారు. కల్లాల మారెమ్మ, విత్తన మారెమ్మ దేవరలను కూడా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు

## వీదిదీపాలు ఎర్పాటు చేయండి


**మహానంది నంద్యాల : ఆగస్టు =04 ప్రజాజ్యోతి** గాజులపల్లె-- నంద్యాల ప్రధాన రహదారిపై వీధి దీపాలు లేకపోవడంతో సోమవారం వేకువజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ దున్నపోతు మృతి చెందింది. రాత్రి వేళల్లో తీవ్ర చీకటి కారణంగా వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



# బడి బస్సు లో ప్రయాణికులు కాకుండ కేవలం విద్యార్థుల కు మాత్రమే అనుమతి ఇవ్వాలి

**సమస్య పై ఫిర్యాదు చేయడానికి వెళ్తే అందుబాటులో లేని డిపో మేనేజర్**

**నిరసన గా డిపో మేనేజర్ రూమ్ తలుపులు మూసి వినతిపత్రం అందచేసిన ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రదీప్**




**పెద్దకడబూరు ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** పెద్దకడుబుర్ నుంచి ఆదోని కి వెళ్లే బడి బస్సులో ప్రయాణికులు కు కాకుండ గా కేవలం విద్యార్థులు కు మాత్రమే కేటాయించలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రదీప్, డివిజన్ అధ్యక్షులు రోషన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమస్య పై డిపో మేనేజర్ గారికి ఫిర్యాదు చేయడానికి వెళ్తే మేనేజర్ గారు అందుబాటులో లేరు అని వినతిపత్రం తీసుకో డానికి కూడా కార్యాలయం సిబ్బంది లేరు అని దింతో వారు మేనేజర్ గారి రూమ్ కి తలుపులు వేసి నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందచేశారు. నిత్యం పెద్దకడుబుర్ మండలం నుంచి దాదాపు వంద మంది పైగా విద్యార్థులు పై చదువులు కోసం ఆదోని వస్తుంటారు అని వారికీ కేటాయించిన బడి బస్సులో ప్రయాణికులు ఎక్కి కూర్చువడంతో బస్సులో విద్యార్థి నిలు, విద్యార్థులు నిల్చొనే వస్తున్నారు మరి కొంత మంది విద్యార్థులకి స్థలం లేకపోవడంతో ఫుట్పాత్ పై ప్రమాదకరంగా నిల్చొని వస్తున్నారు కావున ఇప్పటికి అయినా డిపో మేనేజర్ గారు స్పందించి విద్యార్థులు కు కేటాయించిన బడి బస్సు లో కేవలం విద్యార్థులు కు మాత్రమే ప్రయాణించేలా చూడాలి అలాగే ప్రయాణికులు కోసం మరుక్కో బస్సుని కేటాయించాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోషన్, లక్ష్మణ్, నబి, రామకృష్ణ, సిమ్రాన్ తదితరులు పాల్గున్నారు

# బద్వేల్ సుందరయ్య కాలనీలో నరకప్రాయం

**మురుగుకూపంలో మగ్గుతున్న నిరుపేదలు! రెండేళ్లుగా డ్రైనేజీ లేక రోడ్లపైనే మురికినీరు.. పందుల సంచారంతో అపరిశుభ్రత**

**సచివాలయ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా శూన్యం.. పట్టించుకోని పాలకులు**

**అండగా నిలిచే నాయకుడు లేకనే కాలనీకి ఈ దుస్థితి -- స్థానికుల ఆవేదన**







**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని సుందరయ్య కాలనీలో గత రెండు సంవత్సరాలుగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. కాలనీలోని వీధుల వెంబడి, ఇళ్ల మధ్య ఏడాది పొడవునా 24 గంటలూ మురికినీరు రోడ్లపైనే పారుతోంది. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ మురుగు కాలువల్లో నిరంతరం పందులు పొర్లాడుతుండటంతో కాలనీ పల్లె కంటే హీనంగా తయారైంది.

**అధికారుల నిర్లక్ష్యం.. నిరుపేదలపై వివక్ష:**

ఈ కాలనీలో అంతా నిరుపేదలు, రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య ప్రజలు నివసిస్తున్నారు. తమ సమస్యను గట్టిగా ప్రశ్నించి, అధికారులపై ఒత్తిడి తెచ్చే బలమైన రాజకీయ నాయకుడు లేకపోవడంతోనే ఈ కాలనీ అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయిందని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ తీవ్రమైన సమస్యపై గత రెండేళ్లలో పలుమార్లు వార్డు సచివాలయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా, వారు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి.. కాలనీవాసులు డెంగ్యూ, మలేరియా వంటి వివిధ రకాల జ్వరాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. "ఆస్తి పన్ను, నీటి పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ.. మా సమస్యలు తీర్చడంలో ఎందుకు చూపించడం లేదు? మాకు కులాయిలు, ఇతర హంగులు వద్దు.. ముందు మా ప్రాథమిక సమస్య అయిన డ్రైనేజీ ఇబ్బందిని తొలగించండి" అని కాలనీవాసులు



డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా వివక్ష వీడి స్పందించాలని, సుందరయ్య కాలనీలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో కాలనీవాసులంతా ఏకమై మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల వారికి స్మశాన వాటిక లను ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నల్లప్ప**

**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఎస్సీ' ఎస్టీ వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల వారికి స్మశాన వాటిక లను ఏర్పాటు చేసి, ఎస్సీ ఎస్టీ కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించా లని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మంగళవారం కెవిపిఎస్ నాయకులు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామిదాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరములు పూర్తి చేసుకున్న ఎస్సీ ఎస్టీలకు గ్రామాలలో పల్లెల్లో ఇంకా స్మశాన వాటిక లను ఏర్పాటు చేయుటలో ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నాం, అంతేకా కుండా, గ్రామాలలో పల్లె లలో ఎస్సీ ఎస్టీల పట్ల కుల వివక్షత చూపుతూ, మౌలిక సదుపాయాలు కల్పించుట లో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయి. గ్రామాలలో దళితులకు ఆలయ ప్రవేశాలు లేవు, ఇప్పటికీ కొన్ని గ్రామాలలో షెడ్యూల్ కులాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కూడు గూడు ఏర్పాటు చేయుట లోను దళితులపై దాడులు అరికట్టడంలో, ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతు న్నాయి. నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నాం. దోసలుడికి గ్రామంలో స్మశాన వాటిక లేక షెడ్యూల్డ్ కులాల వారు మరణిస్తే వంకలో పూడ్చడం జరుగు తుంది. స్మశాన వాటిక లేక చాలా దుర్భరమైన, దౌర్భా గ్యమైన పరిస్థితి లో అక్కడ దళితులు జీవిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన దళితుల




తలరాతలు మారడం లేదు. వారు దిగి వీరు ఎక్కి, వీరు దిగి వారు ఎక్కిన గ్రామాల్లో దళితుల తలరాతలు మారడం లేదు దుర్భరమైన జీవితాలను సాగిస్తున్నారు. కసాపురం గ్రామంలో శవాన్ని పూడ్చిన తర్వాత కాళ్లు కడుక్కోవ డానికి ట్యాంకు లేదు, కంప చెట్లతో స్మశాన వాటికనిండి ఉంది. శవాన్ని తీసుకొని పూడ్చడానికి వెళుతున్న సందర్భంలో కంప చెట్లను దాటుకుంటూ నానా కష్టాలు పడుతూ మరణించిన వ్యక్తిని ఖననం చేయాల్సి వస్తుంది. పైగా స్మశాన వాటికలో ఎర్రమట్టిని టిప్పర్ల ద్వారా రాత్రి వేళల్లో గుంత లు పెట్టి అక్రమంగా మట్టిని తరలించడం జరుగుతుంది. అంతేకాకుండా గుంతకల్లు మండలం నందు ఏఏ గ్రామాలలో స్మశాన వాటికలో లేవు తక్షణమే విచారించి చర్యలు తీసుకో వాలని గుంతకల్లు తాసిల్దార్ వారికి వినతి పత్రం ద్వారా కోరడమైనది. లేనిపక్షంలో, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయ డమైనది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కసాపురం రమేష్, మాలమహానాడు ఉపాధ్యక్షులు మొలక. బాలాంజనేయులు, ఐద్వా కమిటీ నాయకురాలు జ్యోతి సుగుణ, ఎమ్మార్పీఎస్ పకీరప్ప మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టును తీవ్రంగా ఖండించిన ఎస్‌డీపీఐ

**హోళగుంద, ఆగస్టు 4, ప్రజా జ్యోతి న్యూస్ –** వైఎస్ఆర్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనను సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్షసాధింపు చర్యలు మంచిది కావని ఎస్‌డీపీఐ ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎఫ్. అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ... ప్రజల మద్దతుతో భారీ మెజారిటీ సాధించిన ప్రజాప్రతినిధిపై తప్పుడు ఆరోపణలు మోపి అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని తమ పార్టీ భావిస్తోంద న్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను పరిశీలిస్తే, ఎమ్మెల్యేపై నిందలు వేయడానికి ఎంతటి దిగజారుడు రాజకీయం చేశారో అర్థమవుతోందని మండిపడ్డారు. ఎవరిపైనైనా ఆరోపణలు వస్తే రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ




జరిపి చట్టప్రకారం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలికి, రాజ్యాంగ విలువలను గౌరవించాలని హితవు పలికారు. విరూపాక్షి కేసులో తక్షణమే పారదర్శక విచారణ జరిపి న్యాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు సలాం, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, కార్యదర్శి హఫీజ్, కోశాధికారి అల్లాబకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల దేవర వేడుకలు



**ఎమ్మిగనూరు, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో గ్రామదేవతలు సుంకులమ్మ, కందనాతి మారెమ్మ అమ్మవార్ల దేవర వేడుకలు మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలోని మహిళలు, భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకుని వరుసగా అమ్మవారి ఆలయానికి బయలుదేరారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. వెంకటగిరి గ్రామంలో ఏటా రెండుసార్లు దేవర వేడుకలు నిర్వహిస్తామని గ్రామస్థులు తెలిపారు. కల్లాల మారెమ్మ, విత్తన మారెమ్మ దేవరలను కూడా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## పంపిణీ..!

**వరదబాధితులకు నిత్యవసరాలు పంపిణీ..!**

**ఎం.పి.డి.వో,స్పెషల్ ఆఫీసర్ ఇమ్మానియోల్..!**



**వి.ఆర్.పురం,ఆగస్టు4(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరద ప్రభావిత గ్రామ మైనధర్మ తాళ్లగూడెం, వడ్డిగూడెం, వరద బాధితులకు మంగళవారం,ఎం.పి.డి.వో, స్పెషల్ ఆఫీసర్ ఇమ్మానియోల్, నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంవరద బాధితులకోసం,నిత్యావసర సరుకులు ఇస్తుందని, పేర్కొన్నారు. ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, నూనె ప్యాకెట్, కందిపప్పు, వరద బాధితుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, పంపిణీ చేశారని, వివరించారు.దాదాపు 160,మంది వరదబాధితకుటుంబాలకు నిత్య అవసరాలను అందించామన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మల్లేశ్వర రావు,వెటర్నరీ అసిస్టెంట్, రాజ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వి.ఆర్.ఓ దినేష్,రేషన్ డీలర్ సీతామాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలి: వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

**ఆగస్టు 6 నుంచి 9 వరకు గుంతకల్లులో రిలే నిరాహార దీక్షలు**




**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా 2025 డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో సమగ్ర విచారణ జరిపించా లని, అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైయస్సార్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నైరుతి రెడ్డి గుంతకల్లు నియోజకవర్గం వైకాపా ముఖ్య నాయకులు కార్యకర్తలతో టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైకాపా ఆగస్టు 6 నుంచి 9 వరకు గుంతకల్లు నియోజకవర్గం లో రిలే నిరాహా ర దీక్షలు నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎస్సీ 2025 అక్రమాలపై సిబిఐ తో విచారణ జరిపించి, లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి హామీలను అమలు చేయాలని, 50 సంవత్సరా లు నిండిన అర్హులందరికీ పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని విస్తృ తం చేయాలని సమావేశం లో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జింకల రామాంజనేయులు, ఫ్లయింగ్ బాబు, నియోజక వర్గ ఎస్సీ సెల్ నాయకులు వీరేష్, వైసిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, యూత్ లీడర్ అబ్దుల్ భాషిద్, మోపురి రాజశేఖర్, గోవింద నాయక్, సుంకిరెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు వంశీ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు నవీన్, పట్టణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 322 నందు గుర్తు తెలియని వ్యక్తులుఆక్రమణ చేసి అక్రమంగా వేసిన ప్లాట్లు రాళ్లను తొలగింపు



**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం నకు సంబంధించిన ఎస్ ఎస్ ట్యాంక్ కొరకు అక్వేర్ చేసిన స్థలములో సర్వే నెంబర్ 322 నందు గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమణ చేసి అక్రమంగా వేసిన ప్లాట్లు రాళ్లను గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. మున్సిపల్ స్థలమును ఆక్రమణ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చరించడం అయినది. మరియు పట్టణ ప్రజలకు తెలియజేయడ మేమనగా ఈ సర్వే నెంబరు 322 చుట్టుపక్కల గల సర్వే నంబర్లను డాక్యుమెంట్లు నందు చూపించి క్రయవిక్ర యాలు జరుపుతున్నారు కావున సదరు మున్సిపాలిటీ స్థలము సరిహద్దుల యందు గల ప్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాల్సిందిగా పత్రికా ముఖముగా తెలియజేయడమైనది.

## శిశువులకు తల్లిపాలే దివ్య ఔషధం

## డాక్టర్ ప్రతిమ, డాక్టర్ గంగాధర్

**గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు**





**గుంతకల్లు ఆగస్ట్ 4 (ప్రజా జ్యోతి):** నవజాత శిశువు లకు తల్లిపాలే దివ్య ఔషధమని, పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టిం చాలని, చిన్నారుల వైద్యుల నిపుణురాలు ప్రతిమ, గైనకాలజిస్టు డాక్టర్ మాత్రేయి, డాక్టర్ గంగాధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఉదయం ఏరియా ఆసుపత్రి నర్సింగ్ కళాశా లల విద్యార్థుల, ఆశ కార్యకర్తలు తో కలసి తల్లిపాల వారోత్స వాలను పురస్కరించు కొని ఏరియా ఆసుపత్రి లోని బాలింత ల వార్డు నందు తల్లి పాల ప్రాముఖ్యతపై తల్లులను చైతన్యపరుస్తూ అవగాహన నిర్వహించాడం జరిగింది. అనంతరం తల్లి పాల విశిష్టతను తెలుపుతూ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశ కార్యకర్తల లకు అవగాహన కల్పిస్తూ బిడ్డకు పాలివ్వడం ద్వారా బ్రెస్ట్ కేన్సర్ ప్రమాదం తప్పుతుం - దని, రుమటాయిడ్ ఆర్థరైటిస్, డయాబెటిస్, గుండె జబ్బులు, రక్తపోటు సమస్యలు తగ్గుతాయ న్నారు. డాక్టర్ అరుణ మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్స వాలపై అవగాహన కల్పిం చాలని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేయస్కరమని అలాగే తల్లిపాల వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామదాసు డిపిఎమ్ఓ (లెప్రసి), హెల్త్ సూపర్వైజర్ ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య కార్యకర్తలు బాబావలి, జాకీర్, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం, ఎస్. రామాపురం గ్రామంలో నిర్వహించిన రీ-సర్వే కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు పాల్గొని రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వం పేదల భూములను ఆక్రమించి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి చిత్రాన్ని ముద్రించడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థను రాజకీయీకరించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం "మీ భూమి మీ హక్కు" అనే నినాదంతో రీ-సర్వే చేపట్టి, భూ వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తోందని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూమి యాజమాన్యంపై స్పష్టత పెరిగి, భూ వివాదాలు తగ్గడంతో పాటు బ్యాంకు రుణాలు, పంట బీమా, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు రైతులకు సులభంగా అందుతున్నాయని వివరించారు. రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొంటూ, ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపవరం మండల రెవెన్యూ అధికారులు, బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గుంతకల్లు డివిజన్‌లో "మ్యాన్ ఆఫ్ ది మంత్" అవార్డులతో ఎనిమిది మంది ఉద్యోగులకు సత్కారం



**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) చంద్ర ఎస్. గుప్తా, రైల్వే భద్రత పట్ల అసాధారణ అప్రమత్తత, అపారమైన అప్రమత్తత (విజిలెన్స్) మరియు అచంచలమైన నిబద్ధతను కనబరిచిన ఎనిమిది మంది ఉద్యోగులను ప్రతిష్టాత్మక మైన "మ్యాన్ ఆఫ్ ది మంత్" అవార్డుతో మంగళ వారం సత్కరించారు. అవార్డు గ్రహీతలు ఎం. శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్, ఆర్‌పీఎఫ్ -- ఎర్రగుంట్ల, గోవిందప్ప, సబ్-ఇన్‌స్పెక్టర్, ఆర్‌పీఎఫ్ -- ఎర్రగుంట్ల, ఎస్. వెంకటరెడ్డి, కానిస్టేబుల్, ఆర్‌పీఎఫ్ -- ఎర్రగుంట్ల, బి. సురేష్ బాబు, ట్రైన్ మేనేజర్, గుంతకల్లు, టి. జ్యోతి ప్రతాప్, పాయింట్స్‌మన్, ఎర్రగుడిపాడు, వై. పురుషోత్తం, పాయింట్స్ మన్, గూటి ఎం. శ్రీహరి, స్టేషన్ మాస్టర్, అనంతరాజు పేట, సి. మల్లేశన్, టెక్నీషియన్-×××/టీఆర్‌డీ, మంత్రాలయం రోడ్, ఈ అవార్డు గ్రహీతలు భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన లోపాలు మరియు నిర్వహణలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను సకాలంలో గుర్తించి, సంభవించే ప్రమాదాలను నివారించడం లో కీలక పాత్ర పోషించడం తో పాటు, రైళ్ల సురక్షితమైన మరియు సజావుగా నిర్వహణకు విశేషంగా దోహదపడ్డారు. అవార్డు గ్రహీతలందరికీ హృదయ పూర్వక అభినందనలు. వారి అప్రమత్తత, అంకిత భావం, వృత్తి నైపుణ్యం మరియు భద్రత పట్ల అచం చలమైన నిబద్ధత ప్రతి రైల్వే ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తాయి. వారి విశిష్ట సేవలు భారతీయ రైల్వే యొక్క మూల విలువలను ప్రతిబింబించడమే కాకుం డా, రైల్వే కార్యకలాపాల ప్రతి అంశంలో భద్రతకు ఉన్న అత్యున్నత ప్రాధాన్య తను మరింత బలపరుస్తున్నాయని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా తెలిపారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**విద్యే మీ భవిష్యత్‌కు బాట**

**నెల్లిపాకలో విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సు**

**గంజాయి, సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు భద్రతపై కీలక సూచనలు**



నెల్లిపాకలో నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎటపాక సీఐ వి.కృష్ణ



నెల్లిపాకలో నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న పోలవరం జిల్లా మహిళా సీఐ ఎం. కన్నపరాజు

**ఎటపాక, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక సర్కిల్ పరిధిలోని నెల్లిపాక జడ్పీ హైస్కూల్, జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఎటపాక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, పోలవరం జిల్లా మహిళా సీఐ ఎం. కన్నపరాజు, ఎటపాక ఎస్ఐ జి. అప్పల రాజు పోలీసు సిబ్బందితో కలిసి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్ర వ్యాలు, గంజాయి వంటి వ్యస నాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ మోజుకు బానిసై తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవ ద్దని హితవు పలికారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. మైనర్ వయస్సు గల విద్యార్థులు మోటార్‌సైకిళు నడపడం చట్టవిరుద్ధమని, రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, మో సాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బంద్‌లు, ఆందోళనలకు దూరం గా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలి

- స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా కృషి చేయాలి
- స్వచ్ఛ భారత్ మిషన్ పై రెండు రోజులా పాటు శిక్షణా కార్యక్రమం
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు,డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ పై పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల పరిశు భ్రత పై ప్రత్యేక దృష్టి వహించాలని స్వచ్ఛ భారత్ లక్ష్యాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారిని గుర్తిస్తే నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలకు సహకారం అందించడం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ,గ్రామాల్లో ఎటువంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం పంచాయతీ కార్యదర్శులు పొన్నాడ జగదీష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత రైతులపై వైఎస్ జగన్ మొసలి కన్నీరు

**రైతుల పేరుతో పార్టీ పెట్టి రైతులను నిండా ముంచిన జగన్ - పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**





**దేవరపల్లి : 04 ఆగస్ట్ దేవరపల్లి : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** తన ఐదేళ్ల పాలనలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేకపోయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కార్చేందుకు దేవరపల్లి రావడం హాస్యాస్పదంగా ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విమర్శించారు. దేవరపల్లిలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని మాట్లాడారు. గత ఏడాదిలో ఎన్నడూ లేని విధంగా పొగాకు రైతులకు మెరుగైన ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఈ ఏడాది పొగాకు ధరకు సంబంధించి సంబంధిత ప్రతినిధులతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు చర్చలు జరుపుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో రైతులను గాలికి వదిలేసిన జగన్ ఇప్పుడు రైతుల సమస్యలపై రాజకీయాలు చేయడం కొత్తేమీ కాదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని చెప్పారు.రైతుల సమస్యలను పరిష్కరించేందు కు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే, కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఇలాంటి రాజకీయ విమర్శలను చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో పొగాకు రైతులతో పాటు ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకట రాజు, సొంఘా రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 15 వరకు వార్డు పర్యటన

**ఈ నెల 12న బద్వేల్‌లో బహిరంగ సభ - జయప్రదం చేయాలి: సిపిఐ నేతలు**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** స్థానిక జేవి భవనంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం పట్టణ సమావేశం జరిగింది. కామ్రేడ్ పడిగే వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణ అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వీధికి వెళ్లినా దోమల బెడద, పందులతో సహజీవనం కనిపిస్తోందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి దోమల నివారణకు స్ప్రేయింగ్, ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రెండు వార్డులకు ఒకచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. చిన్న జ్వరానికి కూడా రకరకాల టెస్టుల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. పట్టణంలో పార్కులు, ఫ్రెష్ క్లబ్, ఆర్టీవో కార్యాలయం, పేద కాలనీలకు సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేవని ప్రశ్నించారు. ఈ నెల 6 నుండి 15 వరకు వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలపై అవగాహన కల్పిస్తామని, 12వ తేదీన నాలుగు రోడ్ల సర్కిల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభను ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో




సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, సహాయ కార్యదర్శి పి.నాగరాజు, విజయమ్మ, నాగసుబ్బయ్య, జి.ఎల్.నరసింహా, నాగేష్, సలోమి, ఓబులపతి, మునిరత్నం, భాష, రవి, రామసుబ్బారెడ్డి, లక్ష్మి, భాను, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయండి

-- సాకే వీరాంజనేయులు,
సాకే గోవిందు పిలుపు



**ప్రజా జ్యోతి నరేష్ పామిడి** ఆగస్టు 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా నలుమూలల గిరిజన సోదర సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు, ఏకలవ్య ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే గోవిందు, డివిఎంసి సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు ని కలిసి కార్యక్రమ నిర్వహణపై చర్చించి, జిల్లా నలుమూలల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన ప్రధాన అంశాలపై చర్చించడంతో పాటు, ప్రభుత్వం నుంచి గిరిజనులకు రావాల్సిన సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని, జీవో నెం. 52ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. అలాగే గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కుల సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించనున్నట్లు పేర్కొన్నారు. కావున, అనంతపురం అర్బన్‌లోని పాతూరు గిరిజన భవనంలో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల గిరిజన సోదర సోదరీమణులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ డైరెక్టర్ రమేష్ నాయక్, మనోహర్, జిల్లా ఎరుకల సంఘం గౌరవ సలహాదారులు పెనుగొండ చంద్రయ్య, పెనుగొండ బాబయ్య, పెనుగొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## చండీపురా వైరస్‌తో 22 మంది చిన్నారుల మృతి

గుజరాత్‌లో చండీపురా వైరస్ వ్యాప్తి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటి వరకు 22 మంది చిన్నారులు మృతి చెందారు. మరో ఏడుగురు చిన్నారులు ఐసీయూలో చికిత్స పొందుతుండగా, 35 మందికి వైరస్ నిర్ధారణైంది. శాండ్ ఫ్లై అనే చిన్న ఈగ ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తున్నట్లు వైద్య అధికారులు వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీ చేపడుతున్నారు. చిన్నారుల్లో జ్వరం, నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పెళ్లైన నెలకే పాము కాటుతో నవవరుడు మృతి

**పత్తికొండ** సంబరాల్లో మునిగితేలాల్సిన ఆ ఇంట్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలముకుంది. నూరేళ్ల పంటగా భావించి వేసిన తాళి ముడి వేసి నెల రోజులు కూడా కాకముందే పాము కాటుకు గురై నవవరుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకెళ్తే స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హోసూర్ గ్రామానికి చెందిన మాలరవి దేవనకొండకు చెందిన లక్ష్మీతో నెల కిందట ఎంతో వైభవంగా వివాహం జరిగింది. ఇరు కుటుంబాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. జరిగిందని కుటుంబీకులు తెలిపారు. అయితే ఆషాడం కావడంతో పుట్టింటికి వెళ్లిన భార్యను చూసేందుకు రెండు రోజుల కిందట దేవనకొండకు వెళ్లాడు. నిద్రిస్తుండగా.. పాము కాటేయడంతో మరణించాడని కుటుంబీకులు తెలిపారు..కుటుంబంలో నిండిన శోకసంద్రం: కళ్లెదుటే కొత్తగా పెళ్లైన భర్త ప్రాణాలు కోల్పోవడంతో నవవధువు రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. "నెల రోజులైనా నిండకముందే నన్ను ఒంటరిని చేసి వెళ్లిపోయావా" అని ఆమె విలపిస్తున్న తీరు చూసి గ్రామస్తులు తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బేతంచెర్ల** : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, పేర్కొన్నారు. బేతంచెర్ల పట్టణంలో మంగళవారం ఇంటింటికి తేదేపా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి హనుమాన్ నగర్, సంజీవ నగర్, కాలనీలలోఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే మండల పరిధిలోని పపాసాని కోటల, తవిసి కొండ, హుస్సేన పురం, గ్రామలలోఎమ్మెల్యే ఇంటింటికి తెదేపా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ అంజి, టైలర్ రాముడు, మాజీ ఎంపీపి సోమ శేఖర్ రెడ్డి, బండికటి వెంకటేశ్వర రెడ్డి, ఉన్నాం సుధాకర్, బీమేశ్వర రెడ్డి, గోపాల్, మద్దయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి నాగ మోహన్, ఎర్రమల, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ.2,000 దాటిన యూపీఐ పేమెంట్లపై చార్జీలు.. కొత్త చట్టంపై కసరత్తు చేస్తున్న కేంద్రం

దేశంలో ప్రస్తుతం యూపీఐ సేవల వినియోగం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు యూపీఐ సేవలన్నీ ఉచితమే. కానీ, ఇకపై ఈ విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. యూపీఐ సేవలపై స్వల్ప ఫీజు వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చట్టంలో మార్పులు తీసుకురానుంది. యూపీఐ పేమెంట్స్‌కు సంబంధించి అమలులో ఉన్న పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్‌కు పార్లమెంట్‌లో సవరణలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ సవరణ చట్టం అమలులోకి వస్తే యూపీఐ లావాదేవీలపై పరిమితమైన ఛార్జీలు విధిస్తారు. ప్రస్తుతానికి మాత్రం ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. కొత్త చట్టం ద్వారా పేమెంట్ ఇండస్ట్రీ వర్గాల ఎప్పటినుంచో కోరుతున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) అమలు చేస్తారు.

## తొట్టిగారిపల్లె పిహెచ్‌సిలో ఆశా సమావేశం

### తల్లిపాల వారోత్సవాలు, నవజాత సంరక్షణపై అవగాహన



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి)** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డా. జి.రాజేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. నవజాత శిశు సంరక్షణలో భాగంగా ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను ప్రతి లబ్ధిదారునికి అందించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. గర్భిణులు, చిన్నపిల్లల సంరక్షణ బాధ్యత ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందిపై ఉందని తెలిపారు. గ్రామాల్లో అన్ని ఆరోగ్య పథకాలను లబ్ధిదారులకు చేరవేయాలని, చంద్రన్న చికిత్స, 108, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సంక్రమణ వ్యాధుల సర్వే, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా ప్రతి బిడ్డకు స్క్రీనింగ్ చేసి మెరుగైన వైద్యం అందించాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కె.చంద్రావతి, హెల్త్ సూపర్‌వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి.జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## బీఎల్‌ఏ-2లకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి

ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన

యువ మోర్చా, మహిళా మోర్చా మండల అధ్యక్షుల నియామక ప్రకటన



నెల్లిపాకలో బీజేపీ నిర్వహించిన బీఎల్‌ఏ-2 దిశానిర్దేశ కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ స్వప్న కుమారి



నెల్లిపాకలో బీజేపీ నిర్వహించిన బీఎల్‌ఏ-2 దిశానిర్దేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ స్వప్న కుమారి, జిల్లా అధ్యక్షుడు ఈక బుల్లికొండలు దొర, పార్టీ నాయకులు, కార్యకర్తలు

**ఎటపాక, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్‌ప్రసాద్ అధ్యక్షతన నెల్లిపాక గ్రామంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో మంగళవారం బీఎల్‌ఏ-2లకు దిశానిర్దేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఈక బుల్లికొండలు దొర, రాష్ట్ర కార్యదర్శి మరియు బీఎల్‌ఏ-1 శ్రీరామ్ స్వప్న కుమారి హాజరై బూత్ స్థాయి ఏజెంట్లకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ లెవెల్ ఏజెంట్ బాధ్యత అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలను వివరించి, ఫారం-6, ఫారం-7, ఫారం-8ల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి బీఎల్‌ఏ తన పరిధిలోని ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సవరణలను సక్రమంగా చేపట్టాలని సూచించారు. అనంతరం యువ మోర్చా మండల అధ్యక్షుడిగా మలోత్ సాయికుమార్‌ను, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా జుట్టి నాగమణిని జిల్లా అధ్యక్షుడు ఈక బుల్లికొండలు దొర సమక్షంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నోముల రామారావు, యువ మోర్చా నాయకుడు మూడే సతీష్‌కుమార్ నాయక్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షురాలు గంధం జయమ్మ, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి రవికుమార్ (గాంధీ), మండల ప్రధాన కార్యదర్శి పెనుబల్లి ప్రసాద్, మండల కార్యదర్శి కుంజ రమేష్, మండల ఉపాధ్యక్షులు నాంపల్లి రమేష్, బొల్లా ప్రసాద్, ఇసంపల్లి శ్రీనివాస్, కుంజ అంజిబాబు, కుంజ నాగరాజు, షేక్ షాబీర్, ఎస్. రాంబాబు, కొర్సా రామకృష్ణ, గద్దల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 41.15 కాంటూరు నిర్వాసితులకు న్యాయం చేయాలి

-- కలెక్టర్‌కు ఆదివాసీ నాయకుల వినతి

18 ఏళ్లు నిండిన యువతకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్



**కూనవరం, ఆగస్టు 4: ప్రజా జ్యోతి** పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో ఉన్న బూజ్జిరాయిగూడెం గ్రామ నిర్వాసితులకు పునరావాసం, మౌలిక వసతులు కల్పించడంతో పాటు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరికీ ( ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ వర్తింపజేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పోలవరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం పోలవరం వరద ముంపు ప్రాంతాల పరిశీలన కోసం బూజ్జిరాయిగూడెం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్, చింతూరు ప్రాజెక్టు అధికారి ( పి ఓ ), కూనవరం తహసీల్దార్, పోలీసు అధికారులను గ్రామస్తులు కలిసి కలిశారు. గ్రామం 41.15 కాంటూరు పరిధిలో ఉన్నందున గ్రామాన్ని ఎప్పుడు పూర్తిగా తరలిస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. అనంతరం నిర్వాసితుల సమస్యలు, డిమాండ్లను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు సోడే సుమన్ మాట్లాడుతూ, 2016 నాటి కట్‌ఆఫ్ ( పి ఎన్ ) తేదీ కారణంగా గత పదేళ్లలో 18 సంవత్సరాలు నిండిన అనేక మంది యువతీ యువకులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అర్హత కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని వదిలి వెళ్లకుండా ఇక్కడే జీవిస్తున్న కుటుంబాల్లో ఇప్పటికే 10 నుంచి 15 మంది యువతీ యువకులు వివాహాలు చేసుకుని కొత్త కుటుంబాలుగా స్థిరపడ్డారని తెలిపారు. వారందరినీ ప్రత్యేక కుటుంబాలుగా గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే రాయణపేటలో పునరావాస ఇళ్లు నిర్మించి, వ్యవసాయ భూములను చదును చేసి అందించాలని, జీవనోపాధి కోసం మేకల పంపిణీ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మోసం హరీష్, పూల కిషోర్, నానుపల్లి వెంకటేశ్వర్లు, హరిబాబు, జెల్లీ రవి తదితరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా అనుబంధ కమిటీల నియామక ప్రక్రియపై బద్వేల్ ఇంచార్జితో వై.ఎస్ జబీవుల్లా చర్చ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ కమిటీల నియామక ప్రక్రియకు సంబంధించి జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వై.ఎస్. జబీవుల్లా మంగళవారం బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి సూర్యనారాయణ రెడ్డి గారిని కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేసే అంశంపై ఇరువురు నాయకులు సమీక్షించారు. పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తూ, అధిష్ఠానం మార్గదర్శకాల మేరకు నియామక ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అలాగే పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో కార్యకలాపాల విస్తరణ, నాయకులు--కార్యకర్తల సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై కూడా విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి చేయూత

- లో ఓల్టేజ్ కారణంగా ఫేజ్ మీటర్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం
- రూ.12 వేలు అందజేసిన 1990 - 91 బ్యాచ్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** జి సిగడాం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 1990 - 91 బ్యాచ్ చేయూతనందించారు. ఈ విషయం తెలిసిన ఆ బ్యాచ్ తమ వంతు సహకరంగా రూ. 12 వేల రూపాయలను ప్రధాన ఉపాధ్యాయులు పి శ్రీనివాస రావు కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రతీ పూర్వ విద్యార్థి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రధాన ఉపాధ్యాయులు ,పాఠశాల సిబ్బంది 1990 - 91 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని అభినందిస్తూ ,వారి సహకారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## గొల్లప్రోలులో తాగునీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం: మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ ప్రజలకు ముందస్తు అలర్ట్. పట్టణంలో తాగునీటి సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రవేశంలోని సూర్యుడు చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఎల్ఎస్ఆర్ ట్యాంకు పనుల నేపథ్యంలో, అక్కడ ఉన్న తాగునీటి ప్రధాన పైప్‌లైన్‌ను వేరే చోటికి షిఫ్ట్ చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ అత్యవసర పనుల కారణంగానే నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందన్నారు.

**ముందస్తుగా నీటిని నిల్వ చేసుకోవాలి**

పైప్‌లైన్ మార్పిడి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇవి పూర్తయ్యే వరకు పట్టణ ప్రజలు సహనంతో మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ కోరారు. పనులు పూర్తయిన వెంటనే తాగునీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ఈ లోపు పట్టణ ప్రజలు తమ అవసరాలకు సరిపడా తాగునీటిని ముందస్తుగానే నిల్వ చేసుకోవాలని కమిషనర్ దివిజ సంపతి తెలిపారు.

## హుస్సేనాపురంలో వైసీపీకి భారీ షాక్.. 22 కుటుంబాలు టీడీపీలో చేరిక



**బేతంచెర్ల: ఆగస్టు 4,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం హుస్సేనాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన 22 కుటుంబాలు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమం మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య అధ్యక్షత న నిర్వహించారు. అలాగే గ్రామ టీడీపీ నాయకుడు బండికాటి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో బండికాటి రామేశ్వర్ రెడ్డి, బండికాటి వెంకటకృష్ణారెడ్డి, బండికాటి ఆదిలక్ష్మి, ఈశ్వర్ రెడ్డి, స్వామి రెడ్డి, నాగేశ్వరరెడ్డి, శేఖర్ రెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, బోయిన నారాయణ, నాగన్న, సుబ్బరాయుడు, రంగస్వామి, కమ్మరి బ్రహ్మయ్యచారి, పాల బ్రహ్మయ్యచారి, బోయిని పెద్ద రంగస్వామి, బోయిని నడిపి రంగడు, మెట్ల నాగేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, చంద్ర లింగమూర్తి, చిన్న రంగడు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, కర్నూలు అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి ,కృష్ణ వర్ధన్ రెడ్డి, పి.ఎ వెంకట్ రెడ్డి, రాజశేఖర్ , టిడిపి నాయకులు భీమేశ్వర్ రెడ్డి , తిరుమలేష్ చౌదరి , 10 వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు, ఉన్నం సుధాకర్, మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి నాగమోహన్, బిజెపి నాయకుడు రమేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన

**– రెండేళ్ల అభివృద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**





**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్:**కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలో పారదర్శక పరిపాలనతో ప్రజల మన్నలను పొందుతుందని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీలో 8 వ వార్డు లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు ప్రజా పాలన ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. 8 వార్డు లో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా కుల మత ప్రాంతీయ తేడాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వ ప్రసాద్ ,కృష్ణాపురం పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ సిమ్మ మాధవి తమ్మినేని గీత మున్సిపాలిటీ కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

**– ఇంటింటికీ కూటమి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంపై సమీక్ష**

**– రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు తెలియజేయాలి**

**– తెలుగుదేశం పార్టీ**



**పెనమలూరు ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ కూటమి ప్రభుత్వం ప్రచార కార్యక్రమం నియోజకవర్గంలో పర్యటనలు సమయాల్లో ఎదురైన పలు అంశాలపై పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తో నియోజకవర్గ అబ్జర్వర్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి చేరుకుని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతీ సమస్యను నమోదు చేసి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రజల విశ్వాసమే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు ,ప్రజా సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు ప్రజా పాలన ,ఇంటింటికీ అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏటీసీలతో ఉపాధి అవకాశాలు మెరుగు

**యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం**

**విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ**

**రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన**

**హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె**



**రాజన్న సిరిసిల్ల :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునికరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు.జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు మూడేళ్లలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్ళు గా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

## గొల్లప్రోలులో దోసకాయ విత్తనాలపై రైతుల ఫిర్యాదు.. సంయుక్త క్షేత్ర పరిశీలన



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలోని గొల్లప్రోలు గ్రామంలో దోసకాయ విత్తనాల నాణ్యతపై రైతులు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం అధికారులు సంయుక్త క్షేత్ర పరిశీలన నిర్వహించారు. ఎం/ఎస్ సృజన సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన ఆర్. ఎన్ . ఎస్ ,ఎం . 1 దోసకాయ విత్తనాల నాణ్యతపై రైతులు ఫిర్యాదు చేయడంతో ఈ పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలనలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రాంతీయ ఉద్యాన పరిశోధన కేంద్రం, కోవ్వూరు శాస్త్రవేత్త డా. వి. శివకుమార్, వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, ఉద్యాన శాఖ అధికారి వై. సోమ రాజశేఖర్ పాల్గొన్నారు. ఫిర్యాదు చేసిన రైతులు మొగలి వీరబాబు, జ్యోతుల వీరబాబు, మొగలి దొరబాబు, మాదేపల్లి చిట్టిబాబు, మొగలి లోవరాజు తమ సమస్యలను సంయుక్త కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే విత్తనాలను విక్రయించిన గొల్లప్రోలులోని శ్రీనివాస ఏజెన్సీస్ యజమాని కేదారిసెట్టి వెంకట సూర్యనారాయణ కూడా హాజరై సంబంధిత వివరాలను కమిటీకి అందజేశారు. విత్తనాల తయారీ సంస్థ ఎం/ఎస్ సృజన సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ముందస్తుగా సమాచారం ఇచ్చి ప్రతినిధిని పంపాలని కోరినప్పటికీ, సంస్థ తరపున ఎవరూ హాజరుకాలేదని అధికారులు తెలిపారు.సంయుక్త కమిటీ రైతులు సమర్పించిన విత్తన ప్యాకెట్లు, కొనుగోలు బిల్లులు, ఇతర ఆధారాలను పరిశీలించారు. అలాగే పంట వయస్సు, మొక్కల ఎదుగుదల, పుష్పించే దశ, కాయల ఏర్పాటు, పంట ఆరోగ్య పరిస్థితి, కాయల ఆకారం, పరిమాణం, రంగు, ఏకరూపత, ఆఫ్–టైప్ లక్షణాలు, పురుగు––వ్యాధుల ప్రభావం, దిగుబడి, మార్కెట్ విక్రయయోగ్యత, రైతులకు జరిగిన ఆర్థిక నష్టం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో నమోదు చేశారు. శాస్త్రవేత్త సాంకేతిక నివేదిక అందిన అనంతరం సంయుక్త కమిటీ సమగ్ర నివేదికను పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులకు సమర్పించనుంది. అనంతరం శాస్త్రవేత్త నివేదిక, సంయుక్త కమిటీ పరిశీలనలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి విత్తనాల చట్టం--1966 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని అధికారులు వెల్లడించారు.

## అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం

**సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్.**

**సి.బెళగల్ :** సి.బెళగల్: రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ముడుమాల, ఈర్లదిన్నె, కొత్తకోట గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి, వేరుశనగ, కూరగాయలు, జీలుగ పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతు మోనోక్రాపింగ్ (ఒకే పంట సాగు) విధానాన్ని విడిచిపెట్టి ప్రధాన పంటతో పాటు రెండు లేదా అంతకంటే ఎక్కువ అంతర పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా పత్తి పంటలో పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను సాగు చేస్తే ప్రధాన పంటతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు.అంతర పంటల వల్ల రైతులకు ఆర్థిక లాభమే కాకుండా, పశువులకు నాణ్యమైన మేత కూడా లభిస్తుందని చెప్పారు. అలాగే నవధాన్యాల విత్తనాలను పొలంలో చల్లడం వల్ల వర్షాలు కురిసిన తర్వాత అవి మొలకెత్తి భూమిని కప్పి ఉంచడంతో కలుపు మొక్కల పెరుగుదల తగ్గడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి ప్రధాన పంటకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ప్రతి రైతు తమ పొలం గట్ల (ఫార్మ్ బండ్స్) వద్ద కనీసం ఎకరానికి ఒక మొక్క చొప్పున కానుగ, వేప, మామిడి, టెంకాయ వంటి చెట్లను నాటాలని ఆయన సూచించారు. ఇవి భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అదనపు ఆదాయ వనరులుగా కూడా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ముడుమాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వద్ద 10 కిలోల నవధాన్యాల కిట్ రూ.800కు అందుబాటులో ఉందని, ఆసక్తి ఉన్న రైతులు వాటిని తీసుకుని తమ పొలాల్లో వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు హిమబిందు, నాగశిరీష, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆఫ్రిన్, విజయలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రవిసాగర్, శేఖర్, వీరన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన 'వెరిటాస్ సైనిక్ స్కూల్' విద్యార్థులు..?

**తిరుపతి:** స్థానిక ప్రెస్ క్లబ్‌లో 'వెరిటాస్ సైనిక్ స్కూల్' విద్యార్థులు సాధించిన ఘనతను తెలియజేసేందుకు తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాల చైర్మన్ బి శేషారెడ్డి మాట్లాడారు. వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని, పాఠశాల కు ట్రోఫీలు మరియు పతకాలు సాధించిన విజేత విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహం గా పాల్గొన్నారు.?పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకుల పర్యవేక్షణలో కఠిన శిక్షణ పొందిన విద్యార్థులు ఈ అద్భుత విజయాలను సొంతం చేసుకున్నట్లు పాఠశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి విభాగంలో జాతీయ అవార్డు అందుకున్న రాజన్న ఫౌండేషన్

**తిరుపతి** సీఎస్ఆర్ టైమ్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో మంగళ వారం నిర్వహించిన 13వ జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత ౹ పర్యావరణ, సామాజిక, సుపరిపాలన సదస్సు మరియు అవార్డులు?2026లో గ్రామీణ ౹ మౌలిక సదుపాయాల అభివృద్ధి (గ్రామాభివృద్ధి) విభాగంలో రాజన్న ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది.ఈ అవార్డును రాజన్న ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని భారతదేశం లోని రొమేనియా రాయబారి సెనా లతీఫ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ మాజీ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర్ ఛటర్జీ చేతుల మీదుగా అందుకున్నారు.విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రంగాల్లో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్, రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణా భివృద్ధి పట్ల మా నిబద్ధతకు ఈ జాతీయ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ గౌరవాన్ని మా ఉద్యోగులు, భాగస్వాములు, గ్రామీణ ప్రజలకు అంకితం చేస్తున్నాం. సమగ్ర గ్రామీణాభి వృద్ధి ద్వారా 'వికసిత్ భారత్?2047' లక్ష్య సాధనకు రాజన్న ఫౌండేషన్ తన సేవలను మరింత విస్తరిస్తుంది" అని అన్నారు. "సమ్మిళిత భారత నిర్మాణంలో బాధ్యతాయుత వ్యాపా రాల పాత్ర" అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో వికసిత్ భారత్?2047 మరియు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు విశేష కృషి చేస్తున్న సంస్థలను సత్కరించారు.

## బిజినెస్

### రూ.2,000 దాటిన యూపీఐ పేమెంట్లపై చార్జీలు.. కొత్త చట్టంపై కసరత్తు చేస్తున్న కేంద్రం




దేశంలో ప్రస్తుతం యూపీఐ సేవల వినియోగం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు యూపీఐ సేవలన్నీ ఉచితమే. కానీ, ఇకపై ఈ విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. యూపీఐ సేవలపై స్వల్ప ఫీజు వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చట్టంలో మార్పులు తీసుకురానుంది. యూపీఐ పేమెంట్స్‌కు సంబంధించి అమలులో ఉన్న పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్‌కు పార్లమెంట్‌లో సవరణలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ సవరణ చట్టం అమలులోకి వస్తే యూపీఐ లావాదేవీలపై పరిమితమైన ఛార్జీలు విధిస్తారు. ప్రస్తుతానికి మాత్రం ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. కొత్త చట్టం ద్వారా పేమెంట్ ఇండస్ట్రీ వర్గాల ఎప్పటినుంచో కోరుతున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) అమలు చేస్తారు. ఈ ప్రతిపాదిత చట్టం ప్రకారం రూ.2,000 అంతకన్నా ఎక్కువ పేమెంట్స్‌పై 0.3 నుంచి 0.5 శాతం వరకు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, ఈ ఛార్జీని వినియోగదారుడు చెల్లించాల్సిన అవసరం లేదు. పేమెంట్ అందుకున్న వ్యాపారులు మాత్రమే ఈ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే, కొత్త చట్టం ద్వారా యూపీఐ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీలు, భారం పడదు. వ్యాపారులు మాత్రమే ఆ మొత్తం చెల్లించాలి. అది కూడా వార్షికాదాయం రూ.1.5 కోట్లు దాటిన వ్యాపారులే. చిన్న వ్యాపారులపై దీని ప్రభావం ఉండదు. భారీ వ్యాపారం చేసే వారిపైనే భారం పడుతుంది. ఈ చట్టం ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. దీన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఒకవేళ దీన్ని అమలు చేయాలనుకున్నా.. ఎలా అమలుచేయాలి, దీని చట్టబద్ధత వంటి అంశాలపై పరిశీలన జరుగుతోంది. న్యాయపరమైన అంశాల్ని నిపుణులు పరిశీలిస్తున్నారు. ఆ తర్వాతే ఇది పార్లమెంట్‌లో సవరణకు వస్తుంది. అంతవరకు ప్రస్తుతం అమలవుతున్న విధానంలో ఏ మార్పూ లేదు. వినియోగదారులతోపాటు, వ్యాపారులు కూడా అదనంగా ఎలాంటి ఛార్జీలు చెల్లించనవసరం లేదు.

### సెబీకి ఎన్ఎస్ఈ రూ. 715 కోట్ల చెల్లింపు




పబ్లిక్ ఇష్యూకి వస్తున్న నేపథ్యంలో కో--లొకేషన్, డార్క్ ఫైబర్ కేసుల వివాదాన్ని నేషనల్ స్టాక్ ఎక్ఛ్?ంజ్ (ఎన్ఎస్ఈ) సెటిల్ చేసుకుంది. ఇందుకోసం మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి రూ. 714.74 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. మొత్తం రూ. 1,491.21 కోట్లకి సెటిల్ చేసేందుకు సెబీ నుంచి సూత్రప్రాయ అనుమతులు లభించడంతో ఈ మేరకు చెల్లింపులు జరిపినట్లు వివరించింది. ఇప్పటికే రూ. 776.47 కోట్లు డిపాజిట్ చేయగా మిగతా మొత్తాన్ని తాజాగా చెల్లించినట్లు పేర్కొంది. రెండు కేసులను రూ. 1,387.39 కోట్లకు సెటిల్ చేసుకునేలా ముందుగా ప్రతిపాదించిన ఎన్ఎస్ఈ, ఆ తర్వాత దాన్ని రూ. 1,491.21 కోట్లకు సవరించింది. ఐపీవో ద్వారా ఎన్ఎస్ఈ దాదాపు రూ. 30,000 కోట్లు సమీకరించే యత్నాల్లో ఉంది.

## హమ్మయ్య ఎట్టకేలకు దిగొచ్చాయి!

# తగ్గిన కూరగాయల ధరలు

హైదరాబాద్‌లోని ప్రజలకు ఇదో ఊరటనిచ్చే వార్తనే చెప్పాలి. ఎందుకుంటే గత కొన్ని రోజుగా ముట్టుకుంటే అంటుకుంటాయోమో అనే స్థాయిలో ఉన్న కూరగాయల ధరలు ఇప్పుడు దిగొచ్చాయి. గత రెండు మూడు వారాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో కాపు కూడా పెరిగిన రైతు మార్కెట్‌లకు వచ్చే కూరగాయల సరఫరా కూడా పెరిగింది. దీంతో అవసరారిని సరిపడా కూరగాయలు అందుబాటులో ఉండడంతో ధరలు కూడా దిగొచ్చాయి. దీంతో హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలోని మోడరన్ అండ్ మోడల్ రైతుబజార్‌తో సహా నగర వ్యాప్తంగా ఉన్న చాలా రైతు బజార్లో కూర గాయల ధరలు ప్రజలకు ఆశించిన మేరే కనిపిస్తున్నాయి. మంగళవారం విక్రయించే రోజువారీ కూరగాయల అధికారిక ధరల జాబితాను ఎస్టేట్ ఆఫీసర్ విడుదల చేశారు. వినియోగదారులకు తాజా కూరగాయలు అందుబాటు ధరల్లో లభించేలా ఈ ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. ధరలను ఈ క్రింది విధంగా నిర్ణయించారు.



ప్రధాన కూరగాయలైన టమాటా కేజీ రూ. 17 ఆలుగడ్డ కేజీ రూ.19, ఉల్లిగడ్డ కేజీ రూ. 34 కి విక్రయిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇక బెండకాయ:రూ.40, వంకాయ:రూ.35 , పచ్చి మిర్చి:రూ.45 , కాకరకాయ:రూ.40, బీరకాయ:రూ.38 , క్యాబేజీ:రూ.18 , క్యారెట్:రూ.41 , గోబిపువ్వు :రూ.25, దోసకాయ:రూ.18, సొరకాయ:రూ.15, పొట్లకాయ:రూ.23 గా విక్రయిస్తున్నారు. అలాగే దొండకాయ:రూ.45 , బీన్స్:రూ.80 , చిక్కుడుకాయ:రూ.50 , గోరుచిక్కుడు:రూ.35 , బీట్ రూట్:రూ.35 , క్యాప్సికం:రూ.40 కీరా (లోకల్):రూ.23, కీరా రూ.45 విక్రయిస్తున్నారు. ఉల్లిపొరక:రూ.55 , కంద:రూ.40 । చామగడ్డ:రూ.35 । చిలగడ దుంప:రూ.35 , గుమ్మడికాయ:రూ.40 లకు అమ్ముతున్నారు.

ఇక ఇతర దినుసులు, పండ్లు, మసాలా దినుసులు ధరలు చూసుకుంటే.. పాత అల్లం కేజీ రూ.220, వెల్లుల్లి కేజీ:రూ.260 ఎండు మిర్చి:రూ.260, పండు మిర్చి:రూ.80 , చింతపండు:రూ.160 , ఆ కాకరకాయ:రూ.135, ఉసిరి:రూ.100, పల్లికాయ :రూ.70, పర్వల్:రూ.65 , లోబా:రూ.23, కరివేపాకు:రూ.50, బొప్పాయి:రూ.40, పుట్టగొడుగులు రూ. 45లకు విక్రయిస్తున్నారు.

## వరుస లాభాలకు బ్రేక్.. నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు

దేశీయ స్టాక్ మార్కెట్‌లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు రేపు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దాంతో బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఐటీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 210.08 పాయింట్లు నష్టపోయి 78,428.95 వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ 159.40 పాయింట్లు క్షీణించి 24,614.90 వద్ద ముగిసింది. రోజంతా నెమ్మదిగా కదులుతూ వచ్చిన నిఫ్టీ, ఒక దశలో 24,428 కనిష్ఠ స్థాయిని తాకింది. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు టాప్ లూజర్లుగా నిలిచాయి. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ ఇండెక్స్ 2 శాతానికి పైగా పతనమై అత్యధికంగా నష్టపోయింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, నిఫ్టీ బ్యాంక్ సూచీలు కూడా నష్టాల్లోనే ముగిశాయి. అయితే బ్రాడర్ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలు కనిపించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.29 శాతం నష్టపోగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం లాభపడింది. వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై ఆర్‌బీఐ గవర్నర్ చేయబోయే వ్యాఖ్యల కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఈ ప్రకటన తర్వాతే మార్కెట్ దిశ, దశ స్పష్టమవుతాయని భావిస్తున్నారు.




## గాయాలతో బుమ్రా సతమతం..

# గాబరా పడుతున్న టీమ్‌ఇండియా

జస్‌ప్రీత్ బుమ్రా.. ఈ పేసర్ బరిలోకి దిగుతున్నాడంటే ప్రత్యర్థి జట్ల బ్యాటర్ల గుండెల్లో గుబులు పుడుతుంది. స్వింగర్లు, యార్కర్లతో హడలెత్తించే పేస్ గుర్రాన్ని ఎదుర్కొవడానికి స్టార్ బ్యాటర్లు కూడా ఇబ్బందిపడతారు. ఇంతటి నాణ్యమైన బౌలర్ కీలకమైన మ్యాచ్‌లకు అందుబాటులో ఉండట్లేదు. అందుకు కారణం అతను వరుసగా గాయాల బారినపడటం. ఈ ఏడాది ఒక్క టెస్టు కూడా ఆడని బుమ్రా (దీబఎతీఖుప్త).. టీ20 ప్రపంచ కప్ ముగిశాక టీ20ల్లోనూ బరిలోకి దిగలేదు. ఐపీఎల్ తర్వాత నెలన్నరపాటు మైదానానికి దూరంగా ఉన్న అతను.. గత నెలలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌తో పునరాగమనం చేశాడు. అక్కడ రెండు మ్యాచ్‌లు ఆడి గాయం కారణంగా మూడో మ్యాచ్‌కు అందుబాటులో లేకుండా పోయాడు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో త్వరలో శ్రీలంకతో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌కు బుమ్రా దూరమయ్యాడు. 2016 జనవరిలో అరంగేట్రం చేసిన బుమ్రా ఇప్పటివరకు గాయం, ఫిట్‌నెస్ సమస్యలతో ఏయే మ్యాచ్‌లు, సిరీస్‌లకు దూరమయ్యాడో ఓ లుక్కేద్దాం.

2022 జులైలో ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో వెన్నెముక గాయానికి గురైన జస్‌ప్రీత్ ఆ తర్వాత యూఏఈలో జరిగిన ఆసియా కప్‌నకు దూరమయ్యాడు.




ఆసియా కప్‌నకు దూరమైన బుమ్రా అదే ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగిన సిరీస్‌తో తిరిగి జట్టులోకి వచ్చాడు. అయితే, మళ్లీ వెన్నునొప్పి సమస్య తలెత్తడంతో 11 నెలలపాటు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ స్టార్ పేసర్ అందుబాటులో లేని లోటు 2022 టీ20 ప్రపంచ కప్‌లో స్పష్టంగా కనిపించింది. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో 2022/23 బోర్డర్-గావస్కర్ ట్రోఫీ, తర్వాత జరిగిన ఐపీఎల్ 2023 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అదే ఏడాది ఆస్ట్రేలియాతో డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా అందుబాటులో లేదు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 209 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 2024-25 బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఐదో టెస్టులో బౌలింగ్ చేస్తున్నప్పుడు బుమ్రా గాయపడ్డాడు. ఆ గాయం నుంచి కోలుకుంటున్న తరుణంలో 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికయ్యాడు. కానీ, నడుము కింది భాగంలో గాయమవడంతో టోర్నీకి దూరమయ్యాడు.

ఇప్పుడు మోకాలి గాయం నుంచి అతడు ఇంకా కోలుకోకపోవడంతో శ్రీలంక పర్యటనకు దూరమవుతున్నాడు. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్, ఆ తర్వాత టీ20 ప్రపంచకప్, ఒలింపిక్స్ లాంటి మెగా ఈవెంట్లు ఉన్నాయి. కాబట్టి.. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీఓఈ) బుమ్రా ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం, గాయాల నుంచి కోలుకునే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరముంది.

## ద్రవిడ్‌లాగే రహానేకు ఎప్పుడూ గుర్తింపు దక్కలేదు: సునీల్ గవాస్కర్

**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అజింక్య రహానేకు దక్కాల్సిన గుర్తింపు ఎప్పుడూ దక్కలేదని దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. "కెప్టెన్‌గా రహానేకు అద్భుతమైన రికార్డు ఉంది. అతను ఆరు టెస్టులకు సారథ్యం వహించగా.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ అద్భుతమైన విజయాలు నమోదైనప్పటికీ అతనికి దక్కాల్సిన గుర్తింపు లభించలేదు. అలాగే రహానే (ూాయఱఅఎఖు తీఖుప్తుఅవ) నాయకత్వానికి కూడా పెద్దగా ప్రశంసలు దక్కలేదు. భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన బ్యాటర్లు లేదా బౌలర్లకే ప్రశంసలు దక్కుతాయి. కానీ జట్టు ఓడిపోయినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లే నిందలు మోయాల్సి వస్తుంది. గాయాలతో బుమ్రా సతమతం.. గాబరా పడుతున్న టీమ్‌ఇండియా




2021 ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి టెస్టులో టీమ్‌ఇండియా కేవలం 36 పరుగులకే కుప్పకూలి తీవ్ర నిరాశలో కూరుకుపోయింది. తదుపరి మ్యాచ్‌ల్లో కోచ్ రవిశాస్త్రితో కలిసి జట్టును ఆ పరిస్థితి నుంచి మెరుగైన స్థితికి చేర్చింది రహానేనే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి గెలుపుబాట పట్టించాడు. ఆస్ట్రేలియాకు కంచుకోట లాంటి బ్రిస్బేన్ గబ్బా మైదానంలో భారత్‌కు అపూర్వమైన విజయాన్ని అందించడమే కాకుండా సిరీస్‌నూ సాధించిపె ట్టాడు. నిజానికి ఆ సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు అగ్రశ్రేణి ఆటగాళ్లు గాయాలు, వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేరు. అయినప్పటికీ భారత్ తన టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక గొప్ప విజయాన్ని అందుకుంది. రహానే నిస్వార్థమైన ఆటతీరుకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అతను సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడు. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నాకు తెలిసి అరడజను కంటే తక్కువమందే ఉంటారు. వారిలో రహానే ఒకడు" అని గవాస్కర్ పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### తొమ్మిదో సీడ్‌గా సింధు సాత్విక్ జోడీకి ఐదో సీడ్



**ఢిల్లీ:** సొంతగడ్డపై బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పీవీ సింధు తొమ్మిదో సీడ్‌గా బరిలోకి దిగనుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీ వేదికగా జరుగబోయే ఈ టోర్నీ కోసం మంగళవారం నిర్వహించిన డ్రాలో షట్లర్లకు సీడింగ్స్ కేటాయించారు. భారత డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టికి ఐదో సీడ్ దక్కగా మెన్స్ సింగిల్స్‌లో లక్ష్యసేన్‌కు 14వ, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్-తనీషా 15వ సీడ్ దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో వరల్డ్ చాంప్ షి యుకీ (చైనా), విమెన్స్ సింగిల్స్‌లో అన్ సె యాంగ్ (దక్షిణ కొరియా) టాప్ సీడ్స్‌గా పోటీపడనున్నారు.

### పాక్‌కు ఆధిక్యం




ట్రినిడాడ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో పాకిస్థాన్ దీటుగా బదులిస్తోంది. రెండో రోజే మెరుగైన స్థితిలో నిలిచిన ఆ జట్టు.. మంగళవారం అదే జోరును కొనసాగించి ఆధిక్యంలోకి వచ్చింది. ఓవర్ నైట్ స్కోరు 266/2తో ఆట కొనసాగించిన పాక్.. కడపటి వార్తలు అందే సమయానికి 381/7 స్కోరు చేసింది. రెండో రోజే శతకం బాదిన అబ్దుల్ షఫీక్ (158 బ్యాటింగ్) భారీ స్కోరు దిశగా అడుగులు వేస్తుండగా బాబర్ ఆజమ్ (88) మరోసారి సెంచరీ ముంగిట విఫలమయ్యాడు. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 344 పరుగులకు ఆలౌటైంది.

## సినిమా ఫలితాలను ముందుగా అంచనా వేయలేం.. 'కంగువ' డిజాస్టర్‌పై స్పందించిన సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన కెరీర్‌లో ఎదురైన బిగ్గెస్ట్ సెట్‌బ్యాక్స్ మరియు విజయాల గురించి తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో భారీ అంచనాల మధ్య విడుదలైన 'కంగువ' సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంపై ఆయన స్పందించారు. సినిమా రంగంలో ఫలితాలను ఎప్పుడూ ముందుగా అంచనా వేయలేమని తెలిపిన సూర్య. ఇండస్ట్రీలో 30 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉన్నానని పేర్కొన్నారు. సినిమా ఫలితాల గురించి వివరిస్తూ.. ఒక చిత్రం కోసం దాదాపు 200 రోజులకు పైగా, అర్ధ సంవత్సరం పాటు ఎంతో కష్టపడి విశ్వాసంతో పని చేసినప్పటికీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. అదే సమయంలో కేవలం 45 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న మరో సినిమా ఆ సంవత్సరపు బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని అన్నారు. 'కంగువ' చిత్రం భారీ బజ్ మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద నిరాశపరచగా, ఆ తర్వాత ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వచ్చిన 'కరుప్పు' సినిమా సూర్య కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదే ఇంటర్వ్యూలో లోకేష్ కనగరాజ్ సినిమా యూనివర్స్‌లోని మోస్ట్ అవేటెడ్ రోలెక్స్ పాత్ర గురించి కూడా సూర్య క్లారిటీ ఇచ్చారు. రోలెక్స్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై తనకు కూడా స్పష్టత లేదని, లోకేష్ ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమాతో పాటు 'విక్రమ్ 2' పనులతో బిజీగా ఉన్నారని తెలిపారు. అయితే లోకేష్ మాత్రం ఇంటర్వ్యూలలో రోలెక్స్ స్క్రిప్ట్ రాస్తున్నానని చెబుతున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు 'ఆవేశం' దర్శకుడు జీతు మాధవన్ దర్శకత్వంలో తన హోమ్ ప్రొడక్షన్‌లో తెరకెక్కిన సినిమా షూటింగ్ నిన్ననే పూర్తయిందని, ఈ సినిమా ఈ ఏడాది చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు రానుందని సూర్య అధికారికంగా ప్రకటించారు.



## 'మిర్జాపూర్' మూవీ నుంచి క్రేజీ ర్యాప్ సాంగ్.. 'దో నంబరీ' పాట విన్నారా!

ఓటీటీలో భారీ క్రేజ్ సంపాదించుకున్న పాపులర్ ఫ్రాంచైజ్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 'మిర్జాపూర్ ది మూవీ' నుంచి మేకర్స్ ఒక క్రేజీ మాస్ ర్యాప్ సాంగ్‌ను విడుదల చేశారు. 'దో నంబరీ' పేరుతో వచ్చిన ఈ హై–వోల్టేజ్ సాంగ్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. ఈ పాటను ప్రముఖ ర్యాపర్ దండా నియోలీవాలా ఆలపించడమే కాకుండా స్వయంగా సాహిత్యాన్ని అందించి, స్వరపరిచారు. 'బందే నంబర్ 1 కే.. ధంధే దో నంబరీ' అంటూ సాగే లిరిక్స్, ఊరమాస్ బీట్స్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 4, 2026 న థియేటర్లలో భారీ ఎత్తున విడుదల కానుంది. మరోవైపు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మిర్జాపూర్ ది మూవీ' ఆఫీషియల్ ట్రైలర్ ఈ నెల ఆగస్టు 11న విడుదల కానుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, అమెజాన్ ఎంజిఎమ్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాను అభినయ్ పండిట్ సినిమాటోగ్రఫీతో, మెహ్రాన్ ఎడిటింగ్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్నారు.

## గచ్చిబౌలిలో చార్మినార్ సెటప్.. ప్రభాస్ ఫౌజీ షూటింగ్‌కు సాలిడ్ ప్లాన్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి–– లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటీవల సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో పలు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పటికీ, వాటికి నిర్మాతలు ఇప్పటికే చెక్ పెట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ–సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.



## ఎప్పటికైనా ఆ తెలుగు స్టార్ హీరో సినిమాలో నటించాలన్నది నా కోరిక.. మనసులో మాట బయటపెట్టిన లయ

సీనియర్ హీరోయిన్ లయ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సావిత్రి, సౌందర్య తర్వాత తెలుగులో హోమ్లీ హీరోయిన్ గా లయ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా తెలుగులో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది లయ. తనదైన అందం, సహజ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుందీ అందాల తార. అయితే పెళ్లి తర్వాత క్రమంగా సినిమాలకు దూరమైంది లయ. భర్తతో కలిసి విదేశాల్లో సెటిలైపోయింది. అయితే ఇప్పుడు పిల్లలు పెరిగి పెద్ద వారవ్వడంతో మళ్లీ సినిమా ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిందీ ముద్దుగుమ్మ. గతేడాది నితిన్ హీరోగా నటించిన తమ్ముడు సినిమాతో సెకెండ్ ఇన్నింగ్స్ షురూ చేసింది లయ. ఇక ఈ ఏడాది శివాజీతో కలిసి సాంప్రదాయనీ సుప్పిని శుద్ధపూసని అనే సినిమాలో లీడ్ రోల్ చేసింది. రీసెంట్ గా జగపతిబాబుతో కలిసి వదలా, అలాగే శ్రీకాంత్ తో కలిసి మిస్టర్ మిడిల్ క్లాస్ అనే సినిమాల్లో లీడ్ హీరోయిన్ గా చేసింది. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ లో లయకు కలిసి రావడం లేదు. ఇప్పటివరకు ఆమె చేసిన నాలుగు సినిమాలన్నీ కమర్షియల్ గా విజయం సాధించలేకపోయాయి. దీంతో రీఎంట్రీలో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తోందీ అందాల తార.

ఇదిలా ఉంటే తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి నటించింది లయ. బాలకృష్ణ వంటి సీనియర్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే ఆమెకు మాత్రం మెగాస్టార్ చిరంజీవి సినిమాలో చేయాలన్న కల కలగానే మిగిలిపోయిందట. ఇదే విషయంపై ఇక ఇంటర్వ్యూలో మాట్లాడిన లయ.. 'ఒక్కొక్కరు ఒక్కో స్టేజ్ నుంచి వస్తారు. హీరోయిన్‌గా రాణిస్తారు. స్టార్‌గా ఎదుగుతారు. సక్సెస్‌ని బట్టి వారి రేంజ్ పెరుగుతూ ఉంటుంది. నేను కూడా ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాను. ఒక స్టేజ్‌కి వచ్చాక మరో స్టేజ్‌కి వెళ్లాలనుకుంటాం. నా సినిమా కెరీర్ లో చాలా మంది హీరోలతో నటించాను. కానీ మెగాస్టార్ చిరంజీవితో కలిసి వర్క్ చేసే అవకాశం రాలేదు. ఆయనతో సినిమా చేయాలన్న కోరిక ఎప్పటి నుంచో ఉంది. కానీ ఇప్పటివరకు ఆ కోరిక తీరలేదు. చిరంజీవితో సినిమా చేయలేకపోయాననే వెలితి అలానే ఉండిపోయింది. ఆ అసంతృప్తి ఇప్పటికీ ఫీలవుతుంటాను. కనీసం సెకెండ్ ఇన్నింగ్స్ లోనైనా ఆయనతో సినిమా చేసే అవకాశం వస్తే బాగుండు' అని చెప్పుకొచ్చారు లయ. ప్రస్తుతం ఈ సీనియర్ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. మరి మెగాస్టార్ తో నటించే ఛాన్స్ లయకు ఎప్పుడు వస్తుందో చూడాలి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,